# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం25 సెప్టెంబర్2024

Digital Edition


## అవినీతికి పాల్పడ్డానని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తా


ప్రజా గొంతుక డెస్క్




అమృత్ పథకంలో రూ.8,888 కోట్ల అవినీతి జరిగిందని బావా, బామ్మర్దులు గొంతుచించుకుంటున్నారని, తాను అవినీతికి పాల్పడ్డానని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి కేటీఆర్, హరీశ్లకు సవాల్ విసిరారు. లేకుంటే, వారు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తారా? అని ప్రశ్నించారు. ఎన్ని గంటలకు ఎక్కడకు రావాలో చెబితే అక్కడకు వస్తానని సవాల్ విసిరారు. సోమవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభలో పొంగులేటి పాల్గొని ప్రసంగించారు.అమృత్ స్కీంలో బీఆర్ఎస్ నాయకుడు కందాళ అల్లుడు సృజన్రెడ్డికే టెండర్ దక్కిందన్నారు. కాళేశ్వరం, మిషన్భగీరథ పేరుతో లక్షల కోట్లు దోచుకుతిన్న ప్రభుత్వం తమది కాదని ఆయన ఎద్దేవా చేశారు. నిరంతరం ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం తమదన్నారు. కేటీఆర్నుద్దేశించి మాట్లాడుతూ... ఆయనకు, ఆయన బావకు అంతర్గత తగాదాలున్నాయని, అవకాశం వస్తే ఇద్దరిలో ఎవరు, ఎవరికి వెన్నుపోటు పొడుస్తారో ప్రజలకు తెలుసునన్నారు. తమపై నింద మోపే ముందు వారి పార్టీని చక్కబెట్టుకోవాలని మండిపడ్డారు.అంతకుముందు ఇల్లెందు నియోజకవర్గ స్థాయి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కబ్జాలకు గురైన ప్రభుత్వ స్థలాలు, భూములను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించారుఅంతకుముందు ఇల్లెందు నియోజకవర్గ స్థాయి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కబ్జాలకు గురైన ప్రభుత్వ స్థలాలు, భూములను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్కారు భూములు కబ్జాలకు గురైతే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ విధానాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను ఉపేక్షించబోమని హెచ్చరించారు. అర్హులైన పేదలందరికీ తెల్లరేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేసే ప్రక్రియ వచ్చే నెలలో ప్రారంభమవుతుందని, ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం కూడా అమలు చేయబోతున్నందున అర్హులైన పేదలను పార్టీలకు అతీతంగా గుర్తించి జాబితాలను సిద్ధం చేయాలన్నారు.

## చంద్రబాబు 100 రోజుల పాలనపై స్పందించిన సోనూసూద్..

ప్రజా గొంతుక డెస్క్



తాజాగా ప్రముఖ నటుడు, మానవతావాది సోనూసూద్ సైతం చంద్రబాబు 100 రోజుల పాలనపై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన విశిష్ట పాలనతో తొలి వంద రోజుల్లోనే ఏపీ ప్రజలు సుఖసంతోషాలతో, సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకున్నారని అన్నారు...ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై 100 రోజులు పూర్తయ్యింది. ఈ 'ఇది మంచి ప్రభుత్వం' అనే నినాదంతో ప్రచార కార్యక్రమం చేపడుతోంది. 100 రోజుల్లో తమ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందన్న వివరాలను తెలియజేస్తున్నారు. ఇదిలా ఉంటే చంద్రబాబు 100 రోజుల పాలనపై వారి పార్టీ నాయకులే కాకుండా పలువురు సెలబ్రిటీలు సైతం స్పందిస్తున్నారు.తాజాగా ప్రముఖ నటుడు, మానవతావాది సోనూసూద్ సైతం చంద్రబాబు 100 రోజుల పాలనపై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన విశిష్ట పాలనతో తొలి వంద రోజుల్లోనే ఏపీ ప్రజలు సుఖసంతోషాలతో, సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ విషయమై ఆయన ఒక వీడియో విడుదల చేశారు.ఇందులో సోసూద్ మాట్లాడుతూ.. 'సుదీర్ఘ పాలనానుభవం ఉన్న సీబీఎన్ సార్ తన విజన్తో రాష్ట్ర భవిష్యత్తు కోసం చర్యలు తీసుకుంటున్నారు. ఆయన విధానాలను ప్రజలు విశ్వసిస్తున్నారు. చంద్రబాబును చూసి గర్వపడుతున్నాను. త్వరలోనే ఆయన్ను కలవాలని కోరుకుంటున్నా' అని చెప్పుకొచ్చారు. ఇక ఏపీని మరింత ప్రత్యేకంగా తీర్చిదిద్దేందుకు తన వంతు సాయం అందిస్తానని ఈ సందర్భంగా సోనూసూద్ మాటిచ్చారు. ఇక పాలనలో సుదీర్ఘమైన అనుభవం ఉన్న చంద్రబాబు.. తన విజన్తో రాష్ట్ర భవిష్యత్తు కోసం చర్యలు తీసుకుంటున్నారన్నారు

## మైనంపల్లి హనుమంతరావు హాట్ కామెంట్స్


ప్రజా గొంతుక డెస్క్



మెదక్ జిల్లా నర్సాపూర్లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నవాళ్లు ఇవ్వాలో రేపో కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని అన్నారు. వాళ్ళని ఏమి అనవద్దు.. వాళ్ళు కూడా మనవాళ్లే అని వ్యాఖ్యానించారు. పార్టీలకు అతీతంగా అరికెపుడి గాంధీ తనకు ఇష్టం అని తెలిపారు. రూ. 10 కోట్లు ఇచ్చి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ అని దుయ్యబట్టారు. కానీ గాంధీ ఒక్క రూపాయి తీసుకోకుండా బీఆర్ఎస్ పార్టీలో చేరారని మైనంపల్లి హనుమంతరావు అన్నారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు చేస్తున్నారు.. కేటీఆర్ రేపటి నుంచి నీకు ఉంటుంది ఇక కాసుకో అంటూ వార్నింగ్ ఇచ్చారు.కొండగట్టులో బస్సు ప్రమాదం, మాసాయిపేట ఘోర రైలు ప్రమాదం జరిగినప్పుడు కేసీఆర్ ఎక్కడున్నారని మైనంపల్లి ప్రశ్నించారు. ప్రభుత్వం పోగానే తెలంగాణ, ఆంధ్రా అంటూ చిచ్చు పెడుతున్నారు.. సెక్రటేరియట్ను కూల్చి బీఆర్ఎస్ వాళ్ళు నిధులు ఎత్తుకెళ్లారు అన్న ప్రచారం ఉంది.. ఈ రోజు మీరు కట్టిన సెక్రటేరియట్లో అన్ని లీకులు అవుతున్నాయి.. బీఆర్ఎస్ వాళ్ళవి క్రిమినల్ మైండ్లు అని ఆరోపించారు. విద్యుత్ అధికారులు కొందరు బీఆర్ఎస్ వాళ్ళకి సహకరిస్తున్నారు.. బీఆర్ఎస్ మీటింగ్ కి వాళ్లే కావాలని కరెంట్ కట్ చేస్తున్నారని మైనంపల్లి హనుమంతరావు అన్నారు.

## సామాన్య కార్యకర్తలకు పెద్దపీట

ప్రజా గొంతుక డెస్క్



ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసింది.. వివిధ కార్పొరేషన్లకు చైర్పర్సన్లను నియమించింది.. ఒకేసారి మొత్తం 20 కార్పొరేషన్ల చైర్మన్ల పదవులు భర్తీ చేసింది.. గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కించుకోలేక పోయిన వారికి.. పొత్తుల్లో టిక్కెట్లు త్యాగం చేసిన వారికి ఈ నామినేటెడ్ పోస్టుల భర్తీలో ప్రాధాన్యత కల్పించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఈ నామినేటెడ్ పోస్టుల్లో టీడీపీకి 16, జనసేనకు 3, బీజేపీకి 1 నామినేటెడ్ పోస్టులు దక్కాయి.. అయితే, నామినేటెడ్ పోస్టుల భర్తీలో సామాన్య కార్యకర్తలకు పెద్దపీట వేసింది టీడీపీ..99 మందితో మొదటి నామినేటెడ్ పదవుల లిస్ట్ ప్రకటించిన కూటమి ప్రభుత్వం.. బీసీ, ఎస్సీ, మైనార్టీ, ఎస్టీలకు పెద్ద పీట వేసింది.. 11 మంది క్లస్టర్ ఇంఛార్జ్‌లకు పదవులు. ఒక క్లస్టర్ ఇంఛార్జ్ కు ఛైర్మెన్ పదవి. ఆరుగురికి యూనిట్ ఇంఛార్జ్‌లకు పదవులు. 20 కార్పొరేషన్లకు చైర్మెన్లు, ఒక కార్పొరేషనుకు వైస్ ఛైర్మెన్, వివిధ కార్పొరేషన్లు సభ్యులను ప్రకటించింది కూటమి ప్రభుత్వం. ఇక, ప్రకటించిన 99 పదవుల్లో యువతకు ప్రాధాన్యం కల్పించారు.. పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు పదవులు కట్టబెట్టారు టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు.. మిత్రపక్షాలకు నాలుగు ఛైర్మన్ పదవులు, వివిధ కార్పోరేషన్లల్లో డైరెక్టర్లుగా నియమించారు.. బీజేపీకి కీలకమైన 20 సూత్రాల అమలు పథకం దక్కింది.. మరోవైపు.. త్యాగధనులు, యువగళం టీం, సీన్సియర్ కేడర్కు ప్రయార్టీ ఇచ్చింది తెలుగుదేశం పార్టీ.. త్యాగరాజుల కోటాలో మంతెన రామరాజు, కొనకళ్ల, పీలా గోవింద్, అబ్దుల్ అజీజ్, కర్రోతు బంగార్రాజు, బురగం శ్రీనివాసులు, పీతల సుజాతకు పదవులు దక్కగా.. యువగళం టీం కోటాలో అనిమిని రవి నాయుడు, దామచర్ల సత్యకు పదవులు కట్టబెట్టారు టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

## కల్తీ నెయ్యివ్యవహారంపై ఏపీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు

ప్రజా గొంతుక డెస్క్



తిరుమల లడ్డూ వ్యవహారంపై కల్తీ నెయ్యివ్యవహారంపై ఏపీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేస్తూ కీలకనిర్ణయం తీసుకుంది. సిట్ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వంఉత్తర్వులు జారీ చేసింది. సిట్ చీఫ్గా గుంటూరు రేంజ్ ఐజీసర్వశ్రేష్ఠ త్రిపాఠిని ప్రభుత్వం నియమించింది. సిట్ సభ్యులుగావిశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్‌రాజుతో పాటు మరికొందరు డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలుఉండనున్నారు. కల్తీ నెయ్యిని తిరుమల లడ్డూ తయారీవినియోగించారనే నేపథ్యంలో కల్తీ ఎలా సరఫరా అయింది.. ఏమేరకు సరఫరా అయిందనే విషయాలపై సిట్ విచారణజరపనున్నట్లు తెలుస్తోంది. ఈ మొత్తం వివాదానికి సంబంధించికారకులు ఎవరనే విషయంపై సిట్ ఆరా తీయనున్నట్లుసమాచారం.

## తిరుమల లడ్డుపై సెటైర్లు

ప్రజా గొంతుక డెస్క్



తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై తమిళ హీరోకార్తీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్కు క్షమాపణ కోరారు. పవన్కల్యాణ్ తనకు అమితమైన గౌరవం ఉంది. అనుకోని అపార్థానికి క్షమాపణ కోరుతున్నానని ట్విట్టర్ లో పేర్కొన్నారు. నేనూ కూడా వేంకటేశ్వరస్వామి భక్తుడినని, ఎల్లప్పుడూ మన సంప్రదాయాలను గౌరవిస్తానని వెల్లడించారు. సత్యం సుందరం ప్రీ రిలీజ్ ఈవెంట్లో తిరుమల లడ్డూ గురించి కార్తీ సెటైర్లు వేశారు. లడ్డూ కావాలా నాయనా అని అడిగారు. అందుకు కార్తీ స్పందిస్తూ.. లడ్డూ టాపిక్ వద్దని.. ఇప్పుడు ఆ అంశం సెన్సిటివ్ టాపిక్ అని కామెంట్ చేశారు. లడ్డూ పవిత్రను దెబ్బతీసేలా కార్తీ మాట్లాడారని, తీరు మార్చుకోవాలని పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. కార్తీ వ్యాఖ్యలను పవన్ కల్యాణ్ ఖండించారు.లడ్డూ మీద జోక్స్ వేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదని సూచించారు.లడ్డూ గురించి కామెంట్ చేయడం సరికాదు. లడ్డూ సెన్సిటివ్ ఇష్యూ అని హీరో కార్తీ అన్నారు. అలా అనడం కరెక్ట్ కాదు. కార్తీ చేసిన వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తాయి. మరోసారి కార్తీ అలా అనొద్దు. ఓ నటుడిగా కార్తీ అంటే నాకు గౌరవం. కానీ లడ్డూ విషయంలో చేసిన కామెంట్లు మాత్రం సరికాదు. సనాతన ధర్మాన్ని అందరూ గౌరవించాలి అని' పవన్ కల్యాణ్ సూచించారు.

# మెగా లోక్ అదాలత్

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ వారు ప్రజలకు తెలియ జేయునది ఏమనగా.?**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. గొడవలు వద్దు-రాజీలు ముద్దు- వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవిత కాలం కొనసాగుతాయి. ఒక వేల ఇంతటితో కలిసుంటాము అని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసిపోతాయి. "మీరే తేల్చు కోండి వివాదాలు కావాలా...? రాజీలు కావాలా? అయితే కేసుల రాజీ కోసం 28-09-2024 తారీఖు వరకు జిల్లాలోని అన్ని కోర్టులలో "మెగా లోక్ ఆదాలత్" ఉంది కాబట్టి .మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ (రాజీ) చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయ బడును.. 1.యాక్సిడెంట్ కేసులు2.కొట్టుకున్న కేసులు3.చీటింగ్ కేసుల కు సంబంధించిన కేసులు4.వివాహ బంధానికి సంబంధించిన కేసులు5.చిన్నచిన్న దొంగ తనం కేసులు, మరియు ఇతర రాజీ పడ దగు కేసులు, మొదలైనవి. ఈ మెగా లోకదాలత్ లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు.. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తుడు (ఇంజురి అయినవారు) తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని మీ కేసు నడుస్తున్న కోర్ట్ కు రావాలి.

## ఎల్ఈడి బల్బులు, ట్యూబ్లు ఎల్ఈడి ఇన్వర్టర్ తదితర

# విద్యుత్ ఉపకరణాలు తక్కువ ధరల్లో...

**సూపెరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్**

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అనుబంధిత ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ ఈ ఈ ఎస్ ఎల్ భాగస్వామ్యంతో విద్యుత్ వినియోగదారులందరికి విద్యుత్ వినియోగం తగ్గించడంలో నాణ్యమైన విద్యుత్ ఉపకరణాలు అనగా ఎల్ఈడి బల్బులు, ట్యూబ్ లైట్లు.ఇండక్షన్ స్టవ్.5 స్టార్ పి ఎల్ డి సి ఫ్యాన్లు, సూపర్ ఎఫిషియంట్ ఎయిర్ కండిషనర్లు,ఎల్ఈడి ఇన్వర్టర్ బల్బులు తదితర విద్యుత్ ఉపకరణాలు తక్కువ ధరల్లో అందుబాటులో ఉన్నాయని పెద్దపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ అన్నారు . వినియోగదారులు ముందుగా %ఒఒఒ ".స్త్రఅజూఎఒశ్రీ.ఒశీఎ% వెబ్సైట్ లో లాగిన్ అయ్యి ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ ఈ ఈ ఎస్ ఎల్ వారి హెూం పేజీ లోకి వెళితే అందుబాటులో ఉన్న విద్యుత్ ఉపకరణాలను కొనుగోలు చేయవచ్చని తెలిపారు. వినియోగదారులకు కావాల్సిన విద్యుత్ ఉపకరణాలు సులభతరంగా ఆర్డర్ చేసుకోవచ్చున్నారు. కొనుగోలు చేసిన వస్తువులను నేరుగా ఇంటికే డెలివర్ చేయబడతాయని పేర్కొన్నారు. అలాగే ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ ఈ ఈ ఎస్ ఎల్ పేజీ లో ఉన్న క్యూ ఆర్ కోడ్ ను కూడా స్కాన్ స్కాన్ చేసి ఆర్డర్ చేసుకోవచ్చున్నారు.ఈ విద్యుత్ ఉపకరణాలు అందుబాటులో ధరలకు , మన్నిక లభించడమే కాక , విద్యుత్ బిల్లుల ఆదా లాంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఒక ప్రకటనలో తెలిపారు.

# పంచాయతీ విధులను పకడ్బందీగా నిర్వహించాలి.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు**

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**







పంచాయతీ పరిధిలో ఉన్న విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఎన్నికలు, సీజనల్ వ్యాధులు, ఎల్.ఆర్.ఎస్, స్వచ్ఛదనం -పచ్చదనం తదితర అంశాల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.సీజనల్ వ్యాధుల నమోదవుతున్న ప్రాంతాలు, వాటి నియంత్రణకు తీసుకున్న చర్యలు, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఓటర్ జాబితా రూపకల్పన, ఎల్.ఆర్.ఎస్ వెరిఫికేషన్ , స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమ అమలు అంశాలను అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి వార్డుల వారీగా తుది ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా పై వచ్చిన ఫిర్యాదులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఒక కుటుంబానికి సంబంధించిన ఓట్లు ఒకే వార్డు పరిధిలోకి వచ్చేలా చూడాలని అన్నారు. ఓటర్ జాబితా రూపకల్పనలో వస్తున్న ఇబ్బందులు, సమస్యలను మండలాల వారిగా తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన, ధృవీకరణ అర్హుల ఎంపిక, రుసుము చెల్లింపు మొదలగు వివరాలను మండలాల వారీగా అడిగి తెలుసుకున్న కలెక్టర్ పెండింగ్ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.గ్రామాలలో ఉన్న సెగ్రిగేషన్ షెడ్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణను ఎంపిఓ లు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీలలో పన్నుల వసూలు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.పంచాయతీ విధులకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు షెడ్యూల్, వారి పని తీరు వేదిక వివరాలు ఎప్పటికప్పుడు అందజేయాలని కలెక్టర్ సూచించారు.సీజనల్ వ్యాధులకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా నమోదు అవుతున్న వైరల్ జ్వరాలు, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా జ్వరాలు వివరాలను జిల్లా వైద్యంలో శాఖ అధికారి ద్వారా కలెక్టర్ తెలుసుకున్నారు. రాబోయే నెల రోజుల పాటు డెంగ్యూ కేసులు, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఫీవర్ సర్వే వివరాలు పంచాయతీ కార్యదర్శులకు, స్థానిక సంస్థల అధికారులకు తెలియజేయాలని, అధికంగా జ్వరాలు నమోదు అవుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు ఫాగ్గింగ్, పరిసరాలను శుభ్రం చేయడం, నిల్వ నీరు లేకుండా చేయడం వంటి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ అన్నారు. గ్రామాలలో ఫాగ్గింగ్ సంపూర్ణంగా నిర్వహించాలని అన్నారు. ఫీవర్ కేసులు ఎక్కువ అయ్యే ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఫీవర్ కేసులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.స్వచ్ఛదనం పచ్చదనం కింద గ్రామాలలో పారిశుద్ధ్యం, పరిశుభ్రత, మొక్కల సంరక్షణ మొదలగు పనులు నిరంతరాయంగా కొనసాగాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి రోగులను పట్టించుకోని వైద్యుడు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

**భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ డాక్టర్ వింత పోకడ...**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్మగూడెం మండలం చిన్న ఆర్లగూడెం గ్రామానికి చెందిన కొర్స రామ చిట్టి అనే నిరుపేద ఆదివాసి వ్యక్తి తన కాళ్ళలో ఉన్న రాడ్లు తీపించుకోవడానికి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో సుమారుగా జాయిన్ అయి ఇప్పటికీ ఏడు రోజులు అవుతుంది. అతనికి ఆరోగ్య శ్రీ అప్రూల్ కూడా వచ్చింది. కానీ భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఉన్న ఆర్థోపెడిక్ డాక్టర్ ఇప్పటివరకు అతను వద్దకు వెళ్లి ఒక్కసారి కూడా చూడలేదని వారే వచ్చి ఆపరేషన్ ఎప్పుడు చేస్తారని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పు ఇవాళ చేస్తా రేపు చేస్తా అని చెప్పి, మరలా ఈరోజు అడిగితే ఇంకా మూడు రోజులు వరకు కుదరదు అని చెప్పి వాళ్లని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆదివాసి కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఒకవైపు నా కొడుకుకి పాము కరిసి ఉంటే అటు నా కొడుకుని చూసుకోలేక ఇటు నా భర్తకు ఆపరేషన్ జరగక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నామని ఆదివాసి మహిళ కొర్స పున్నమ్మ మాకు న్యాయం చేయండి అని ఆవేదన వ్యక్తం చేసింది. భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వచ్చే ఆర్థోపెడిక్ రోగులందరికీ ఇదే పరిస్థితి ఉంటుందని ఈ విషయంపై గతంలో ఐటిడిఏ పిఓ గారికి ఫిర్యాదు చేసినామని అయినా కూడా ఎటువంటి మార్పు లేదని. ఈ సమస్యపై కూడా ఈరోజు పిఓ గారికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ తరపున ఫిర్యాదు చేస్తామని ఆ పార్టీ నాయకులు తెలియజేశారు.

# మహిళలకి, ఆడపిల్లలకి ఏ సమస్య ఉన్నా ధైర్యంగా షీ టీం కి కంప్లైంట్ ఇవ్వచ్చు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**









భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ సర్ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ కొత్తగూడెం నందు అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ ప్రోగ్రాం లో భాగంగా షీ టీం ఎస్సై రమాదేవి మాట్లాడుతూ టీజీ డబ్ల్యూ ఎస్ డబ్ల్యూ ద్వారా ఏర్పడిన షీ టీం మహిళలలపై జరుగు నేరాలని అడ్డుకొని వారికి,న్యాయం చేయుటకి వీలుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైనవిభాగం.మహిళలపై,దౌర్జన్యం, రాగ్గింగ్,టీజింగ్, బ్లాక్మెయిలింగ్, బ్యాడ్ కామెంట్స్, రాంగ్ కాల్స్. రాంగ్ మెసేజెస్ ఇలాంటి ఇబ్బందులు ఎదురైనా షీ టీం ని నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీం ఫోన్ నెంబర్ 8712682131 కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు. కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు అలాగే ఏ హెచ్ టి యు మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకి పనిచేస్తుంది.మానవ అక్రమ రవాణా చేసి ఆర్గాన్స్ అమ్మడం, వెట్టిచాకిరీ చేపించడం,వ్యభిచారం,చైల్డ్ మ్యారేజ్ చేపించడం జరుగుతుంది. ఇలాంటివి జరగకుండా ఏ హెచ్ టి యు పనిచేస్తుంది అని తెలిపారు.అమ్మాయిలకి, ఆడవారికి ఏ ఇబ్బంది ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ని కన్సల్ట్ అవ్వొచ్చు అని షీ టీమ్ ఎస్సై తెలిపారు.ఇంకా ఎన్ఎస్ఎస్ స్విచ్ భారత్, ట్రాఫిక్ రూల్స్, సేఫ్టీ గర్ల్ అండ్ చైల్డ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్, కాలేజీ అధ్యాపకులు,తోపాటు షీటీం ఎస్ఐ,వారి ఏ హెచ్ టి యు సిబ్బంది పాల్గొన్నారు.

# కళాశాల సమస్యల పై ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం కి వినతిపత్రం.




**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి కళాశాల సంబంధించిన సమస్యలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి తెలియజేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్ బిల్డింగ్ కోరకు, ల్యాబ్ %ు% ఎక్యూమెంట్స్ , గ్రంధాలయం బుక్స్ గురించి తెలియజేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో మాట్లాడి మంజూరు చేయాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, పుల్లగిరి నాగేంద్ర, కళాశాల సిబ్బంది జిల్లా నోడల్ఆఫీసర్ ఇంటర్ విద్య హెచ్.వెంకటేశ్వరరావు,ఇంచార్జి ప్రిన్సిపాల్.డి.సుధాకర్ రెడ్డి గారు,లైబ్రేరియన్.కె.గరుడా చలం, సీనియర్ అసిస్టెంట్బి.రత్న,ల్యాబ్ అసిస్టెంట్ చిన్న వెంకట నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు..



**ఇచ్చిన మాటకు కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం.మహాలక్ష్మి పథకం ధ్రువ పత్రాలను అందజేత మహిళలకు మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సిలిండర్ ధ్రువ పత్రాలను అందజేత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,కార్యదర్శి గోపాల్ నాయక్**

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో పరిగి శాసనసభ్యులు,డీసీసీ అధ్యక్షులు,డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో 2 లక్షల రైతు రుణమాఫీ విషయంపై రైతులతో మాట్లాడుతున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదిరాజ్,కార్యదర్శి గోపాల్ నాయక్ చేతుల మీదుగా ఇచ్చిన మాటకు కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ధ్రువ పత్రాలను మహిళలకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.కాబట్టి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలో ప్రజా సంక్షేమమే ప్రభుత్వ దెయంగా పని చేస్తున్నదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో భాగంగా గ్యాస్ సబ్సిడీ పత్రాలను మండల స్పెషల్ ఆఫీసర్ స్థానిక తహసిల్దార్ మురళీధర్ తో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆనందం,పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్,రామచంద్రయ్య,కృష్ణయ్య,మోత్కూర్ వెంకటేష్,జంగయ్య,భాను,పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు ఉన్నారు.

# 4 లేబర్ కోడ్ ల,3 నేర చట్టాలను రద్దు చేయాలని,

**కే జీ బీ వీ నాన్ టీచింగ్ వర్కర్స్ కు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 30 న ఛలో హైదరాబాద్ ధర్నా ను విజయవంతం చేయండి**

**వలిగొండ సెప్టెంబర్ 24 ప్రజా గొంతుక ప్రతినిధి**




ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర కమిటీ..పార్లమెంట్ లో తగినంత మెజారిటీ రాకపోయినా,మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయడం మానుకోవడం లేదని,కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లుగా ముందుకు తెచ్చిన మోడీ వంద రోజులలో అమలు చేస్తామని బరితెగించి మాట్లాడిందని,3 నేర చట్టాలను బలవంతంగా ప్రజలపై,కార్మికులపై ప్రయోగించి,ప్రజా ఉద్యమాలను అణిచివేయడం,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడం,శాశ్వత ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాన్ని వేగవంతం చేస్తూ,స్కీం వర్కర్ లైనట్టి కే జీ బీ వీ, ఆశ, అంగన్వాడి, మిడ్ డే మీల్స్ తదితర కార్మికులకు కనీస వేతనం చెల్లించకుండా,పనిభారం పెంచుతూ,శ్రమ దోపిడీకి గురిచేయడమే విధానంగా మోడీ ప్రభుత్వం ఎంచుకున్నదని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ విమర్శించారు.మంగళవారం నాడు వలిగొండ కే జీ బీ వీ నాన్ టీచింగ్ వర్కర్స్ లతో కలిసి సెప్టెంబర్ 30 నాడు హైదారాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే పోస్టర్,కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కే జీ బీ వీ నాన్ టీచింగ్ వర్కర్స్ 4కె.విజయకుమారి,బాలమణి,వైష్ణవి, పార్వతమ్మ,మాధవి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి

**ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మంగళవారం**



తాండూరు ఎంపీడీవో కార్యాలయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి కల్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కుల పంపిణీ 35 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు మండలంలో 6 కోట్ల 65 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు మండలం ప్రజలకు త్రాగునీరు ఎల్లంపల్లి నుండీ ఇవ్వడానికి కృషి చేస్తామని అన్నారు నాయకులు, ప్రజల సహకారంతో మండలం ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో , ఎమ్మార్వో ఎంపీడీవో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విలేకరులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం.కొండా చరణ్

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/చర్ల మండలం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గత మూడు రోజుల క్రితం మత్తు పదార్థాలు నివారించాలని మత్తు పదార్థాలు సేవించి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతను కాపాడాలని మత్తుపదార్థ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలని వార్త రాసినందుకు ప్రజాజ్యోతి విలేఖరి అలవాల సతీష్ ఇంటిపై గుర్తుతెలియని దుండగులు, ఆకతాయిలు, రౌడీ మూకల్లా రాళ్లదాడి చేయడాన్ని , ఫోన్లు చేసి బెధిరించడాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇటీవలకాలంలో చర్ల మండలంలో అక్రమాలకు పాల్పడుతున్న అక్రమార్కులు ప్రశ్నించిన వారిని బెదిరించడం,విలేకరులపై దాడులు చేయడం పరిపాటిగా మారింది ఇది సమాజ గమనానికి అత్యంత ప్రమాదకరం ప్రశ్నించేవారిని మంచిని చెడుని సమాజం ముందుకు తీసుకువచ్చి ప్రజలకి తెలియజేసే పాత్రికేయుల మీద దాడులు చేయడం బెదిరించడం ద్వారా నియంత్రించాలని అనుకోవడం దుర్మార్గం. మంచి కోసం తమ గలాన్ని వినిపించే విలేకరి మిత్రులకు సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పార్టీ నిరంతరం అండగా ఉంటుందని ఈ విషయమై చేసే ప్రతి కార్యక్రమానికి పార్టీ సహాయ సహకారాలు ఉంటాయని విలేకరి మిత్రులు భేదాభిప్రాయాలను వీడి ఐక్యంగా ముందుకు సాగాలి. ఈ ఘటనను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ప్రతి ఒక్కరూ ఖండించాలి. పోలీసు వారు ఈ విషయమై తక్షణమే విచారణ చేసి సదరు దుండగులను గుర్తించి వారిపై చట్టపరమైన కట్టిన చర్యలు తీసుకోవాలని మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ డివిజన్ నాయకులు కొండా చరణ్ తెలిపారు.

# ఏ బి వి పి మంథని నూతన నగర కార్యవర్గం ఎన్నిక

**ప్రజా గొంతుక న్యూస్ / మంథని/ సెప్టెంబర్ 24**



ఏ బి వి పి మంథని నగర శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ పాల్గొనడం జరిగినది ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతాలతో ఎంతోమంది విద్యార్థులను జ్ఞానశీల ఏకత సాధనలకై జాతీయ పునః నిర్మాణం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం అని చెప్పారు. విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు నిర్వహించింది. నేటికీ 76 వసంతాలు పూర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా నేడు ప్రపంచవ్యాప్తంగా అవతరించింది. పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతి ఒక్క విద్యార్థిని జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని కొనియాడారు. అనంతరం విభాగ్ కన్వీనర్ అజయ్ నూతన నగర కార్యవర్గాన్ని ప్రకటించారు. పెద్దపల్లి నూతన నగర కార్యదర్శిగా జంగపల్లి అరవింద్ నగర ఉపాధ్యక్షులు గా ఆరెపల్లి వినోద్, అఖిలేష్ నగర సంయుక్త కార్యదర్శిలు గా బిబ్బిలి విశాల్, తోటపల్లి జశ్వంత్, శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జ్ గా దాసరి అఖిలేష్ వినయ్ నియమించారు.అనంతరం నగర కార్యదర్శి జంగపల్లి అరవింద్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ముందుండి జాతీయ భావాలలో పెంపొందించడంలో నా వంతు పాత్ర పోషిస్తానని తెలియజేశాడు. నగర కార్యదర్శి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు..

# ఎంపీడీవో కు మెమోరండం అందజేసిన

**తెలంగాణ.ఉద్యమకారుల ఫోరమ్ సంగిశెట్టి క్రిస్టఫర్ వలిగొండ సెప్టెంబర్ 24 ప్రజా గొంతుక ప్రతినిధి**



తెలంగాణ ఉద్యమంలో వీరోచిత మైన.. పోరాటలు చేసిన. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం వెంటనే కమిటీ వేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల పోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్. ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి జితేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. జార?ండ్ ప్రభుత్వం. ఉద్యమకారులను గుర్తించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగు అంజయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, సీనియర్ నాయకులు శీలం స్వామి, గంధమల్ల బాలయ్య, కదిరేనీ స్వామి, పబ్బు లక్ష్మయ్య, కీర్తి కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో కూల్చివేయడం కేవలం కొందరి వ్యాపారస్తుల కోసమే. మీ ప్రభుత్వమే కదా తప్పులుంటే విచారణ చేపించండి

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తనపై,తన కుమారుని పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చేసిన అసత్య ఆరోపణలు ఖండిస్తూ మంచిర్యాల నియోజకవర్గ ప్రజలకు ఎవరు ఎలాంటి వారు అనేది చాలా బాగా తెలుసు మా పైన ఎన్ని ఆరోపణలు చేసిన ఎదుర్కొనే శక్తి ఆ భగవంతుడు మాకు ఇచ్చారు.మీరు మా పై చేసిన అసత్య ప్రచారాన్ని ప్రజలెవరూ నమ్మరు, ఇలా తప్పుడు ప్రచారం చేయడం కేవలం స్థానిక ఎమ్మెల్యేకి మాత్రమే చెందిందని అన్నారు, ఇది కేవలం నా మీద నా కుమారుడు మీద తప్పుడు ప్రచారం చేసి,తప్పుడు కేసులు పెట్టాలనే ఉద్దేశంతో మాత్రమే చేసిన ఆరోపణలు తప్ప,వేరే ఏం లేదు, మంచిర్యాలలో అభివృద్ధి పేరుతో మార్కెట్ ఏరియాలో కూల్చివేతలు కేవలం కొందరి వ్యాపారస్తుల కోసం మాత్రమే చేస్తున్నారు అని అన్నారు, కేవలం ఎనిమిది నెలల్లో మంచిర్యాలని మాఫియాగా చేసిన ఘనత స్థానిక ఎమ్మెల్యేది అని అన్నారు, అలాగే గంజాయి చేలామని అవుతుందని అన్నారు, మేము పూర్తిగా గంజాయికి కానీ మందు తాగడానికి కానీ మేము పూర్తిగా వ్యతిరేకము అని మాపై మా కుమారునిపై ఆరోపణలు చేసే ముందు ఒకసారి నీ గురించి నువ్వు నీ ఆత్మ విమర్శ చేసుకో అని అన్నారు, హైదరాబాదులోని కాప్రాలో వందలాది మంది ముఖ్యమంత్రి కి ,ఉప ముఖ్యమంత్రి కి మంచిర్యాల ఎమ్మెల్యే మా భూములు కబ్జా చేస్తున్నారని వినతి పత్రాలు, ధర్నాలు,నిరాహార దీక్షలు చేశారని అన్నారు,అలాగే నువ్వు 2014లో కాగజ్ నగర్ లో పోటీ చేసినప్పుడు ఈ కాప్రా భూ బాధితులు నీకు వ్యతిరేకంగా మా భూములు కబ్జాలు చేశారంటూ నీకు వ్యతిరేకంగా ప్రచారం చేసింది ఒకసారి గుర్తు చేసుకో. నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాల పేరుతో కూలగొట్టడం కాకుండా వారు ఉంటున్న భూమికి స్థానికంగా ఉండే రేటు ప్రకారం ప్రభుత్వానికి డబ్బు కట్టిచ్చి వాటిని రెగ్యులరైజ్ చేయడానికి పోరాడాలి తప్ప కూలగొట్టడానికి కాదు అని అన్నారు, అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రిటైర్డ్ సింగరేణి ఉద్యోగస్తులకి 242 గజాల భూమి ఇస్తానని అన్నారు, వారికి భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు, అంతేకానీ కట్టుకున్న ఇళ్లను కూలగొడితే కచ్చితంగా వ్యతిరేకిస్తాను, నా సిద్ధాంతం కట్టుకుంటు పోవడం, నీ సిద్ధాంతం కట్టుకున్న ఇల్లు కూలగొట్టకుండా పోవడం అని అన్నారు, మంచిర్యాల లో చేసిన ప్రతి అభివృద్ధి వెనక దివాకర్ రావు ఉన్నారు అని గుర్తుపెట్టుకో, అలాగే 119 నియోజకవర్గాలలో మంచినీరు ఎవరు ఇవ్వలేదు కేవలం నేను మాత్రమే ఇచ్చానని చెప్పుకోవడం ఈ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి, మంచిర్యాలలో నీరు ఇవ్వడానికి కారణం ఆనాడు నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కట్టిన ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారానే అని గుర్తు చేశారు అన్నారు.324 సర్వే నెంబర్ లో గజం స్థలం కూడా మాకు లేదు, ఇప్పుడు నీ ప్రభుత్వము ఉంది నువ్వే ఎమ్మెల్యేగా ఉన్నావ్ నీకు దమ్ముంటే, నువ్వు చెప్పే మాటల్లో నిజం ఉంటే 57 ఎకరాల భూమిని తీసి ప్రభుత్వానికి అప్పజెప్పు అని అన్నారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్, బిజెపి ఒకటా, నువ్వు ఇంత బలహీనమైన ఎమ్మెల్యే అంటే మొన్న జరిగిన పార్లమెంట్ ఎలక్షన్ లు మీ కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు సూటిగా బిజెపికి ఓటు వేయమని చెప్పారు, వారిని బహిష్కరించగలవా? ఒకవేళ వారిని బహిష్కరిస్తే నువ్వు వాళ్ళని సమర్థించినట్టు కాదు బహిష్కరించకపోతే నువ్వు వాళ్ళని సమర్ధించినట్టే అని అన్నారు, పార్లమెంట్ ఎలక్షన్ లో గెలిచిన ఎంపీ ని కూడా మంచిర్యాల నియోజకవర్గానికి రాకుండా చేస్తున్నావంటే దానిని ఏం రాజకీయం అంటారు సమాధానం చెప్పాలి, అలాగే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీలో ఉంటుంది ఇక్కడ ఈ నియోజకవర్గంలో లక్షెట్టిపేట, నస్పూర్ లో ఉంటుంది కానీ మంచిర్యాలలో ఉండొద్దా,మంచిర్యాల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వెజ్, నాన్ వెజ్ దూరం దూరంగా ఉంటాయి, అలాగే 119 నియోజకవర్గలలో కేవలం మంచిర్యాలలో మాత్రమే నీళ్లు ఇచ్చుమంటే మరి పక్కన ఉన్న చెన్నూరు బెల్లంపల్లి ఎమ్మెల్యే,జన్నారం ఎమ్మెల్యే రాజీనామా చేయారు,నీళ్లు ఇయ్యని ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి రాజీనామా చేయరని అని నేను అడుగుతున్న, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ జన్నారం ఎమ్మెల్యే వెల్మ బొజ్జ ప్రెస్ మీట్ పెట్టి కేవలం మంచిర్యాలలో మాత్రమే ఇచ్చారా మీ నియోజకవర్గంలో కూడా ఇచ్చారనేది చెప్పాలి, ఈరోజు మంచిర్యాల నియోజకవర్గంలో ప్రజలు నీరు తాగుతున్నారంటే ఆ పుణ్యం నడిపెల్లి దివాకర్ రావు ది, ఎల్లంపల్లి ప్రాజెక్టుది అని అన్నారు, అలాగే గంజాయి గురించి నువ్వు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు పలికినట్టు ఉన్నాయి, హైదరాబాదులో పేకాట క్లబ్బుల నడిపిన నువ్వు ఇలాంటి మాటలు మాట్లాడుతుంటే మంచిర్యాల ప్రజలు నవ్వుతున్నారు, ప్రేమ్ సాగర్ రావు కుట్రలో భాగంగా మంచిర్యాలలో గంజాయి విక్రయిస్తున్నారని తప్పుడు కేసులతో ఒక గ్రౌండ్ క్రియేట్ చేసి బిఆర్ఎస్ పార్టీ నాయకులను,నన్ను, నా కుమారుడు విజిత్ కుమార్ మీద కేసులు పెట్టాలనే కుట్ర జరుగుతోంది, వాటిని మేము న్యాయపోరాటంతో ఎదుర్కొంటాం దైవ బలంతో ఎదుర్కొంటాం,కార్యకర్తల బలం తో ఎదుర్కుంటాం, ఈ మంచిర్యాల ప్రజలు నాలుగు సార్లు గెలిపించినందుకు వారి కోసం ఎంత దూరం వెళ్లడానికైనా సిద్ధమని అన్నారు, మంచిర్యాలలో కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అంటే కూలగొట్టుడు, కొట్టిచ్చుడు,కేసు పెట్టుడు అని అన్నారు, నువ్వు అభివృద్ధి చేస్తానని బాగా స్మాట్లాడుతున్నావు కదా నువ్వు కరకట్ట కట్టడం కాదు సూపర్ స్పెషాలిటీ కట్టడం ని వాళ్ల కాదు కానీ , మీరు ఇస్తామని చెప్పిన ఆడబిడ్డలకి కళ్యాణ లక్ష్మి ( లక్ష రూపాయలతో) పాటు తులం బంగారం ఇచ్చి మాట్లాడు అని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# క్రీడా పోటీల్లో జిల్లా స్థాయి కి ఎంపికైన రాహుల్ విద్యార్థులు.

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం ఏ హెచ్ ఎస్ ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమ, మంగళవారం నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థులు సత్తా చాటారు..అథ్లెటిక్స్ అండర్-17 బాలుర విభాగం లో 800- మీటర్ల పరుగు పందెంలో పి.కృష్ణ చైతన్య ప్రథమ స్థానం అలాగే 200 మీటర్ల పరుగు పందెం లో %ఖ%.మనోహర్ ప్రథమ స్థానం అదేవిధంగా అండర్ -14 విభాగం లో 200 మీటర్ల పరుగు పందెం లో సిహెచ్.సాయి కిరణ్ ద్వితీయ స్థానం లలో రాణించి సత్తా చాటి జిల్లా స్థాయి కి ఎంపిక కాగా బాలికల విభాగంలో వాలీబాల్ అండర్-17 బాలికల విభాగంలో కొట్టె.జెస్విని జోనల్ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపికయ్యింది. ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్ మరియు జిల్లా స్థాయి కి ఎంపికైన విద్యార్థులను రాహుల్ విద్యాలయం చైర్మన్ డాక్టర్ డి ఎన్ కుమార్ మరియు ఎడ్యుకేషనల్ డైరెక్టర్ పీవీపీసీ శాస్త్రి లతో పాటు ప్రిన్సిపాల్ వర్మ రాజు,సీనియర్ అధ్యాపకులు ఎంవీల్ నరసింహారావు, జి పి రామారావు, బి.క్రాంతికుమార్, ఎస్ కె ఉస్మాన్, బోసుబాబు,కె ప్రదీప్ పలువురు అభినందనలను తెలియజేశారు.

# వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ కు సన్మానం

**వలిగొండ సెప్టెంబర్ 25 ప్రజా గొంతుక ప్రతినిధి.**



వలిగొండ మండల ఎస్సై యుగంధర్ గౌడ్ ను మంగళవారం . కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు.. బండారు నరసింహారెడ్డి ఓ బి సి సెల్. చిలకమర్రి కనకాచారి..మర్యాదపూర్వకముగా. కలసి శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో. తుమ్మల నరసయ్య సేవాసమితి అధ్యక్షులు లింగయ్య మాజీ సర్పంచ్ చమ్మయ్య బండి రవికుమార్ ఆవుల స్వామి ఆవుల అంజయ్య మర్రి నాగరాజు తదితరులు పాల్గొని ఎస్ఐ ని సన్మానించడం జరిగినది

# వినాయక నిమజ్జనానికి హాజరైన మాజీ.. ఎంపీపీ చిట్టేడి..జనార్దన్ రెడ్డి

**వలిగొండ సెప్టెంబర్ 24 ప్రజా గొంతుక ప్రతినిధి.**



వలిగొండ మండలంలోని.ఆరూరు ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర వినాయక నిమజ్జనానికి మంగళవారం మాజీ ఎంపీపీ చిట్టి జనార్దన్ రెడ్డి హాజరై స్వామివారి ఆశీర్వాదాలు తీసుకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి కీర్తిశేషులు తుమ్మల నరసయ్య సేవాసమితి అధ్యక్షులు కశిర బోయిన లింగయ్య మాజీ సర్పంచ్ చెమ్మయ్య మాజీ ఎంపిటిసి చంద్రయ్య ఆవుల సత్యనారాయణ కసర బోయిన నరసింహ జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి రవికుమార్ ఆవుల అంజయ్య మాజీ ప్రైమరీ స్కూల్ చైర్మన్ మాజీ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు క్యాదారి శ్రీనివాస్ సుంకి ఆనంద్ కసిర బోయిన మహేష్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు

# క్రీడ పోటీలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:: సెప్టెంబర్ 24:షేక్ షాకీర్ ::హాలియా**





నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియాబీ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నియోజకవర్గ స్థాయి బాల బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది ఈ ఆటల పోటీలో ప్రారంభోత్సవానికి ఎస్ఐ సతీష్ రెడ్డి మరియు ఎంఈఓ బాలు నాయక్ మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ ప్రారంభించి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది అనంతరం వారు మాట్లాడుతూ. క్రీడా పోటీల ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు స్నేహపూరిత వాతావరణం మరియు పోటీ తత్వం నెలకొంటుంది అన్నారు అనంతరం ముఖ్య అతిధులుగా హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ కంభంపాటి శంకర్ మాట్లాడుతూలి దేశం కోసం చిన్న వయసులోనే తన ప్రాణాలను లెక్క చేయకుండా ఉరికొయ్యలను ముద్దాడిన భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శంగా ఉండాలని న్నారు అలాంటి వీరుడి ఉత్సవాలు జయంతి సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మ శక్తిని వెలికి తీసేందుకు దోహదపడతాయన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డీజిల్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్ కోరే రమేష్ పిడి వెంకట్రాంరెడ్డి పీఈటీలు రమేష్ పరమేష్ నరేష్ రాము చంద్రం కోటి సురేష్ గిరి ముత్తు ఎస్ఎఫ్ఐ నాయకులు చందు వర్షిత్ జానీ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం లక్ష్యాలను పూర్తి చేయాలి...

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రతి క్లస్టర్ పరిధిలో 30 ఎకరాల మేర ఆయిల్ పామ్ సాగు**

**నవంబర్ నాటికి మరో 1500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తీరించాలి**

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**

మన పెద్దపల్లి జిల్లాకు కేటాయించిన ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వ్యవసాయ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లాలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలు, ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతులు, ఆయిల్ పామ్ సాగు విస్తరణ, డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు, ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు సన్నద్ధత మొదలగు అంశాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వ్యవసాయ శాఖకు సంబంధించి పని తీరులో మన పెద్దపల్లి జిల్లా ఎప్పుడు రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం రైతు బీమా కు సంబంధించి కొన్ని కేసులు పెండింగ్ ఉన్నాయని, వీటిని వ్యవసాయ అధికారులు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండల పరిధిలో రాబోయే యాసంగి సీజన్ కు అవసరమైన ఎరువులు, యూరియా స్టాక్ ఉందో లేదో పరిశీలించాలని అన్నారు. రైతు రుణమాఫీ కి సంబంధించి పెండింగ్ ఉన్న రైతుల కేసులను అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షించి అర్హులకు రుణమాఫీ ఫలాలు చేరే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. క్రాప్ బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. మన జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభమైందని, ఆశించిన మేర ఆయిల్ పామ్ పంటల సాగు బదిలీ జరగడం లేదని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరానికి మన జిల్లాకు కేటాయించిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యం పూర్తి చేసేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో కనీసం 30 ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగు విస్తరించాలని, ప్రతి క్లస్టర్ లో రైతులను గుర్తించి నిరంతరం ఫాలో అప్ చేస్తూ , ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులతో మాట్లాడించాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుంచి మొక్కల సబ్సిడీ డీడీ కట్టించాలని కలెక్టర్ తెలిపారు. డ్రిప్ ఏర్పాటుకు సంబంధించి పూర్తి స్థాయి సబ్సిడీ భరించేందుకు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ముందుకు వచ్చిందని, దీనిని వినియోగించుకొని రైతులు ఆయిల్ స్థామ్ సాగు మారేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ మొదటి రెండు వారాల్లో క్షేత్రస్థాయిలో రైతులను ఒప్పిస్తే యాసంగి సీజన్ లో పామాయిల్ ప్లాంటేషన్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్ద రైతుల వద్దకు వ్యవసాయ అధికారులు ప్రత్యేకంగా వెళ్లి ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలను వివరిస్తూ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లాభదాయక పంటల దిశగా రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యంగా పనిచేస్తుందని కలెక్టర్ అన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు మొక్కల దగ్గర నుంచి డ్రిప్ ఇరిగేషన్, అంతర్ పంటల సాగు ప్రతి అంశంలో ప్రభుత్వం సహకరిస్తూ సబ్సిడీలు అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం వివిధ దశలలో అందిస్తున్న సబ్సిడీలు, ఆయిల్ పామ్ సాగు వల్ల 3 సంవత్సరాల తరువాత వచ్చే భారీ రాబడి తదితర అంశాలను రైతులకు వివరిస్తూ నవంబర్ నాటికి పెద్దపల్లి జిల్లాలో మరో 1500 ఎకరాలలో రాబోయే రబ్బీ సీజన్ లో ఆయిల్ పామ్ సాగు జరిగేలా వ్యవసాయ అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సన్నద్ధం కావాలని అన్నారు. సన్న ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని, దీనిపై వ్యవసాయ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు చేసేందుకు ప్రాణాలకు రూపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## జయహో.. నిత్య జనగణమన



**జనగణమన పరిశీలనకు వచ్చిన కర్ణాటక వాసులు**

**ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్**

జమ్మికుంట పట్టణంలో 2017 ఆగస్టు 15వ తేదీన అప్పటి సీఐ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిత్య జనగణమన కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా అమలులోకి తీసుకొని వచ్చారు. భారతదేశంలో హర్యానాలోని ఈస్నార్ తర్వాత తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంటలో ప్రారంభమైంది. జమ్మికుంట పట్టణంలోని ప్రధాన కూడల వద్ద మైకులను ఏర్పాటు చేయడంతో పాటు ఉదయం ఎనిమిది గంటలకు ప్రతినిత్యం జనగణమన ప్రారంభమవుతుంది. జయహె నిత్య జనగణమన అంటూ పట్టణ ప్రజలతో పాటు వివిధ పనుల మీద వచ్చే ప్రజలు సైతం జనగణమన వచ్చే సమయానికి నిలబడి రెండు నిమిషాల పాటు జెండా వందనం చేయడం జరుగుతుంది. జమ్మికుంట పట్టణంలో జరుగుతున్న నిత్య జనగణమనను పరిశీలించేందుకు కర్ణాటకలోని బీదర్ కు చెందిన జైహింద్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో హర్యానా తర్వాత జమ్మికుంట పట్టణంలోనే నిత్య జనగణమన పాడడం జరుగుతుందని ఇక్కడి ప్రజలందరూ జనగణమన వస్తున్న సమయంలో ఉన్నచోటనే నిలబడి సెల్యూట్ చేయడం జరుగుతుందని, ఇక్కడి ప్రజల దేశభక్తికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తమ రాష్ట్రంలో సైతం ఇదే తరహాలో నిత్య జనగణమన కొనసాగించేందుకు పరిశీలనకు వచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బివిఎస్ఉప్పిన్, రామకృష్ణ మునిగల్ ,అరవింద్ కులకర్ణి, నిజ లింగప్ప తాగరే, గంగప్ప సావలే, రతన్ కమల్ తో పాటు జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి ,పట్టణ ప్రముఖులు డాక్టర్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సంకేత భాషల

## బదిరుల దినోత్సవం...

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



అంతర్జాతీయ సంకేత భాషల బదిరుల దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని 23 నుండి 29 సెప్టెంబర్, 2024 వారం రోజులు వివిద కార్యక్రమాలు నిర్వహించుచున్నామని, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయములోని సమావేశ మందిరం నందు ఎ.ఎన్.ఎమ్ లకు నిర్వహించిన అవగాహన శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ తెలిపారు ప్రపంచంలో దాదాపు 9.9% మంది వినికిడి లోపంతో బాధపడుతున్నారు, వీరిలో 51.2% మంది 60 ఏళ్ల వయస్సులో ఉన్నారు. అందువల్ల ఆ కుటుంబాలకు సైన్ లెర్నింగ్ మరియు మద్దతును అందించడానికి సేవలు తప్పనిసరిగా అందించడానికి సిద్ధంగా ఉండాలి. తద్వారా వారు తమ జాతీయ భాషలను నేర్చుకోగలరు మరియు ఉపయోగించగలరు.ఈ "అంతర్జాతీయ బధిరుల వారోత్సవం"ని పాటించేందుకు జిల్లాలో వివిధ కార్యకలాపాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కలిగించాలి. అలాగే అన్ని పాఠశాలల యందు, కళాశాలల యందు ఈ కార్యక్రమం గురించి అవగాహన కలిగించి వినికిడి లోపం ఉన్న వారిని గుర్తించి రికార్డు చేసుకుని ఉండాలి. సాధ్యమైనంతవరకు బ్లూటూత్, ఇయర్ ప్లగ్, హెడ్ ఫోన్ల వాల్యూమ్ 50 డిసిబిల్స్ కు మించని వాటిని వినియోగించాలి. పిల్లలు ఆన్లైన్ గేమ్స్ ఆడకుండా నిరోధించాలి, సోషల్ మీడియా వాడకాన్ని తగ్గించాలి, ఈవెంట్ల యందు ధ్వనిస్థాయి 100 డిసిబిల్స్ కు మించకుండా చూసుకోవాలి. వినికిడి లోపం ఉన్న వారిని గుర్తించిన వెంటనే నిపుణుల దగ్గరికి రెఫర్ చేసి వారి సమస్యను పరిష్కరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమాల వివరాలను ఆయుష్మాన్ భారత్ పోర్టల్ నందు అప్లోడు చేయగలరని ఎ.ఎన్.ఎమ్ లకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్న ప్రసన్నకుమారి ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ సుధాకర్ రెడ్డి. జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు రాజేష్ , మధుసూదన్.మరియు జిల్లా డాటా మేనేజర్ మహేందర్ పాల్గొనడం జరిగినది.60 రోజుల జాతీయ టొబాకో నియంత్రణ కార్యక్రమము- నేటి నుండి ప్రారంభం జాతీయ టొబాకో నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నుండి నవంబర్ 23 వరకు నిర్వహించే అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల యందు "టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 2.0" కార్యక్రమాన్ని వైద్య , ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగినదని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, పెద్దపల్లి డా. కె. ప్రమోద్ కుమార్ అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో మరియు అన్ని విద్యాసంస్థల్లో సభలు, అవగాహన సమావేశాలు నిర్వహించి, టొబాకో వలన వచ్చే నష్టాలను వివరించి యువత దాని బారిన పడకుండా చూడాలని, విద్యాసంస్థల పరిధిలో 100 మీటర్ల పరిధిలో ధూమపానం నిషేధమని, బహిరంగ ధూమపానం చట్ట వ్యతిరేకమని, అందుకు జరిమానా మరియు శిక్ష అనుభవించాల్సి వస్తుందని అందరికీ తెలియపరచాలి. 60 రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో అన్ని గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలో అందరికీ పొగాకు వలన క్షయ వ్యాధి మరియు క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని తెలియచేయాలి అని అన్నారు. ఆ విదంగా అవగాహన కల్పించి "టొబాకో ఫ్రీ గ్రామాలు" గా గుర్తింపు పొందునట్లు చేసి నిర్ధారించిన గ్రామాల నివేదికను ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుందని అందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని జిల్లా ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్. రాజమౌళి తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్న ప్రసన్నకుమారి ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ సుధాకర్ రెడ్డి,జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు రాజేష్ , మధుసూదన్,మరియు జిల్లా డాటా మేనేజర్ మహేందర్. తదితరులు పాల్గొన్నారు.

# ఎర్లీ లెర్నర్ అసైన్మెంట్ టూల్ పై సమీక్షించిన..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**

ఎర్లీ లెర్నర్ అసైన్మెంట్ టూల్ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం గూగుల్ మీట్ ద్వారా అజిత్ ప్రేమ్ జి ఫౌండేషన్ వారితో ప్రీస్కూల్ యాక్టివిటీ ప్లానింగ్ , ఇంప్లిమెంటేషన్ పై గూగుల్ మీట్ ద్వారా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అజిత్ ప్రేమ్జి ఫౌండేషన్ ప్రతినిధులు ఎర్లీ లెర్నర్ అసెస్మెంట్ టూల్ ఈజీగా పిల్లలు నేర్చుకునే విధంగా రూపుదిద్దుకోవటం జరిగిందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంగన్వాడి సెంటర్లో ప్రీ ప్రైమరీ రివైజ్డ్ కరికులం సిలబస్ నీ బలోపేతం చేయడానికి గాను ముందుగా బేస్ లైన్ టెస్ట్ నిర్వహించాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి, సిడిపిఓ , సూపర్వైజర్లు, జిల్లాలో గల నోడల్ ఆఫీసర్స్ ఫర్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ వారితో ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకొని చేసి పిల్లల ప్రీస్కూల్ డెవలప్మెంట్ కోసం షెడ్యూల్లో మార్పులు చేసుకుంటూ ప్లాన్ చేసుకొని ఇంప్లిమెంటేషన్ కచ్చితంగా చేయాలని క్వాలిటీ అసెస్మెంట్ కచ్చితంగా పాటించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సిడిపిఓ లు, జిల్లా నోడల్ అధికారులు,సూపర్వైజర్లు, అజిత్ ప్రేమ్ జి ఆఫీసర్స్, పోషణ అభియాన్ స్టాఫ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారణ్య ఆవాస పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛత పై అవగాహన.

**ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్**



స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట విద్యారణ్య ఆవాస పాఠశాలలో స్వచ్ఛత పై స్కూల్ పిల్లలతో ప్రతిజ్ఞతో పాటు మరియు తడి చెత్త, పొడి చెత్త సేకరణ పై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారి హెల్త్ అసిస్టెంట్ మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛత లో భాగస్వాములు కావాలని మీ స్కూల్ ఆవరణంలో చెత్త చెదారం వేయకుండా ఎప్పటికి అప్పుడు శుభ్రం చేయకోవాలని మరియు రోజు తినే ఆహార భోజనంలో తిని వదిలేసిన భోజనాన్ని తడి చెత్త డబ్బాలో వెయ్యాలని తగు సూచనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# శివంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా షేక్ అబ్దుల్ అజీజ్ :

**శాల్వతో సన్మానించిన నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత రెడ్డి.**

**శివంపేట. ప్రజాగొంతుక న్యూస్, సెప్టెంబర్ 24:**



మెదక్ జిల్లా. నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి శివంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అబ్దుల్ అజీజు ఏకగ్రీవంగా సందర్భంగా శివంపేట మండలంలోని గోమారం గ్రామంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి స్వగృహంలో శివంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ అజీజ్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించిన వారిలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మన్సూర్,జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు వాకిటి హనుమంత రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాద గౌడ్, మర్రి మహేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి,శ్రీశైలం యాదవ్,వాకిటి బిక్షపతి రెడ్డి, వాకిటి శశిధర్ రెడ్డి,వాకిటి శ్రీనివాస్ రెడ్డి,తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్ట్ సంఘాల నాయకులు వి. గోవింద్ చారి,షబీర్, ఆర్. నాగేష్,ఖదీర్,పద్మాచారి, శ్రీకాంత్,బాలు నాయక్ ప్రజాపతి నిధులు,నాయకులు తదితరులు ఉన్నారు.

# 'బెస్ట్ టీచర్ 'అవార్డు పొందిన ఉపాధ్యాయులకు సన్మానం...!

**సన్మానించిన గార్డియన్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్.**

**ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్**




జమ్మికుంట ప్రపంచంలో అత్యుత్తమమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అటువంటి వృత్తిలో ఉత్తమ సేవలు అందించిన ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు ఆధ్వర్యంలో కరీంనగర్ పద్మనాయక కళ్యాణ మండపంలో 2024 బెస్ట్ టీచర్స్ అవార్డు కార్యక్రమం లో జమ్మికుంట కు చెందిన సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ స్కూల్ లో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న, బాలసాని శోభ, బడుగు మమత లకు మంగళవారం ఉత్తమ ఉపాధ్యాయ సర్టిఫికెట్, మెమొంటో, శాలువా తో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు చేతుల మీదుగా అవార్డు పొందారు. బెస్ట్ టీచర్స్ అవార్డు పొందిన తమ పాఠశాల ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకుష్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తమ సేవలు చేసినటువంటి వారికి గుర్తింపు ఉంటుంది అని ప్రపంచంలో అత్యుత్తమమైన వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి ప్రధానమైనదని ఎన్ని కోట్లు సంపాదించిన విద్యార్థుల ప్రేమ, అభిమానాల ముందు తక్కువ అని అందుకే తల్లి తండ్రి తర్వాత స్థానం గురువుది అని కొనియాడ రు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు కు ప్రపంచంలోనే ఒక చరిత్ర ఉంది

**సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గజ్వేల్**

**ప్రజా గొంతుక**



తిరుపతి లడ్డుకు ఉన్న ప్రాముఖ్యత ప్రపంచంలో దేనికి లేదంటే అతిశయోక్తి కాదు అని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు పత్రికా ముఖంగా మాట్లాడుతూ భక్తులు భక్తిశ్రద్ధలతో మహా ఇష్టంగా స్వీకరించే ప్రసాదాల్లో తిరుపతి లడ్డూదే తొలిస్థానం అన్నారు. కోట్లాది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుపతి లడ్డును నలుగురికి పంచి తాము స్వీకరించే భక్తుల నమ్మకాన్ని నేడు కొల్లగొట్టారన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం తగిన శిక్ష విధిస్థాడన్నాడు. హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదన్నారు. నేడు హిందూ సమాజం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయన్నారు.

# అభాగ్యులకు ఆర్థిక చేయూత

**దాతృత్వం చాటుకున్న ఆనంద్ విద్యా మందిర్ ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ సిస్టర్ ఫాతిమా**



ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్24) సూర్యాపేట: గత నెలలో కురిసిన భారీ వర్షాలకు తల్లిదండ్రులతో పాటు సర్వం కోల్పోయిన అన్నదమ్ములకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆనంద్ విద్యామందిర్ ఉన్నత పాఠశాల (మిషనరీ స్కూల్) ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ సిస్టర్ ఫాతిమా రూ. 50 వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా పాలేరులో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన ఎండి యాకూబ్ సైదాబీ దంపతులకు ఇద్దరు కుమారులు ఎండి యూసుఫ్, షరీఫ్ ఉన్నారు. అనుకోకుండా వచ్చిన భారీ వర్షం వారి కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. వరదలో అన్నదమ్ముల తలిదండ్రులతో పాటు సర్వస్వాన్ని కోల్పోవడాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకుని చలించిపోయిన సిస్టర్ ఫాతిమా వెంటనే తమ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల నుండి రూ. 50 వేలను వసూలు చేసి మంగళవారం షరీఫ్ కు విద్యార్థుల చేత అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాతలు తమ వంతుగా అభాగ్యులకు చేయూత ఇవ్వాలని కోరారు.

# షేక్ అబ్దుల్ అజీజ్ ను శాల్వతో సన్మానించిన్న మైనంపల్లి హనుమంతరావు.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 24:**



మెదక్ జిల్లా. శివంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ అజీజ్ ఎన్నికైన సందర్భంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు శాలువలతో ఘనంగా సన్మానించి అభినందించారు శివంపేట మండలంలోని గోమారం గ్రామంలో వచ్చిన సందర్భంగా ఆయన శివంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ ఎన్నికైన సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించి అభినందించిన వారిలో నరసాపురం మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,తూముకుంట నర్సారెడ్డి, నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకాంచి సుదర్శన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, సోమన్న గారి రవీందర్ రెడ్డి,చింతల కర్ణాకర్ రెడ్డి,గోమారం గ్రామ మాజీ సర్పంచ్ పి. లావణ్య మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి,చెరుకుపల్లి నర్సింహారెడ్డి, పి. బుచ్చిరెడ్డి,పి. వెంకటరెడ్డి,కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బండారు గంగాధర్,కాముని శ్రీనివాస్,బాలకృష్ణ,పి. హనుమంత్ రెడ్డి,తలారి శివులు,నర్సింగ్, రమేష్ ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాపతినిధులు తదితరులు పాల్గొన్నారు

# 3వ తేదీన తిరుపతిలో వారాహి సభ

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షను తిరుమలలో అక్టోబర్ 2వ తేదీన విరమిస్తారు. ఇందులో భాగంగా అక్టోబర్ 1వ తేదీన తిరుపతికి చేరుకొని అలిపిరి మెట్ల మార్గం ద్వారా నడుచుకొంటూ తిరుమలకు చేరుకుంటారు. 2వ తేదీ ఉదయం స్వామివారిని దర్శించుకొంటారు. అనంతరం ప్రాయశ్చిత్త దీక్షను విరమిస్తారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్ర ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించి అపవిత్రం చేసిన విషయం వెలుగులోకి వచ్చిన దరిమిలా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన సంగతి విదితమే. సోమవారాని కి దీక్ష రెండో రోజుకు చేరుకుంది. 11 రోజుల దీక్షను తిరుమల ఏడుకొండల స్వామిని దర్శించుకొని విరమిస్తారు. 2వ తేదీన తిరుమల కొండపై ఉంటారు. 3వ తేదీన తిరుపతిలో వారాహి సభను నిర్వహించాలని పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారు.

# విలేకరుల సమావేశంలో పాల్గొన్న..మాజీ మంత్రి మరియు,నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: సెప్టెంబర్ 24 :షేక్ షాకీర్: మిర్యాలగూడ ::నల్లగొండ జిల్లా**



నల్లగొండ జిల్లా:మిర్యాలగూడ నియోజకవర్గం.మిర్యాలగూడ పట్టణం.బి.ఆర్.యస్ పార్టీ కార్యాలయంలో.నిర్వహించినవిలేఖరుల సమావేశంలో.మాజీ మంత్రివర్యులు,సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి తో కలిసి పాల్గొన్న.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఈ సమావేశంలో.మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయ సింహ రెడ్డి,మాజీ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిట్టిబాబు నాయక్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, బి.ఆర్.యస్.వి రాష్ట్ర కార్యదర్శి షోహెబ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎస్ జి టి లకు అవకాశం కల్పించాలి : తపస్

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 24:**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తుప్రాన్ మండల శాఖ ఆధ్వర్యంలో కిష్ట పూర్, ఇస్లాం పూర్, నాగుల పల్లి, గుండ్రడి పల్లి పాఠశాలల లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కార్యదర్శి దుబాషి భాస్కర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జిటి లకు అవకాశం కల్పించాలని,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శాసనమండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని,317 జీవో బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, ప్రాథమిక పాఠశాలల కు హెచ్ఎంల పోస్టులు మంజూరు చేసి, వాటిని భర్తీ చేయాలని, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న డీ ఏ లను, జిపిఎఫ్ బకాయిలను వారి ఖాతాలోవెంటనే జమ చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చక్రవర్తి, తూప్రాన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాను ప్రసాద్ గౌడ్, సంతోష్,సంజీవ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలి...

**ఎమ్మెల్యే విజయరమణ రావు రైతు సంక్షేమానికి కృషి చేయాలి**

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**





నూతనంగా నియమితులైన పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప వైస్ చైర్మన్ కూర మల్లా రెడ్డి మరియు నూతన డైరెక్టర్లు మంగళవారం రోజున ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి తమ పై నమ్మకంతో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గంలోకి నియమించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరంపెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు నూతన చైర్మన్ ఈర్ల స్వరూపకి, వైస్ చైర్మన్ కూర మల్లా రెడ్డి కి మరియు పాలకవర్గానికి తమ నియామక పత్రాలను అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రైతు సంక్షేమానికి కృషి చేయాలని పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నూతన డైరెక్టర్లు ఆల్ల సుమన్ రెడ్డి పోత్కపల్లి ప్యాక్స్ చైర్మన్. కొమ్ము కరుణాకర్, సోమ చంద్రయ్య, మడగోని శ్రీనివాస్, కొలిపాక కనకయ్య, వేగోలపు పెద్ద రాజేశం, పిట్టల కొమురయ్య, ఎం.డి గౌస్ మియ, గోపతి సదానందం, కొల్లూరి రామచంద్రం, తిప్పరపు ప్రభాకర్, సరోత్తం రెడ్డి, ఎడ్ల మహేందర్, ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రక్తం ,ప్లేట్లెట్స్ దానం చేసిన రాయికల్ వాసులు





**ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలో భారతి బ్లడ్ బ్యాంక్ నందు పెగడపెల్లి మండల కి చెందిన నాగునూరి రమేష్ అనే వ్యక్తికి శాస్త్ర చికిత్స నిమిత్తం బి పాజిటివ్ బ్లడ్ అవసరమని డోనర్స్ గ్రూపులో తెలపగా రాయికల్ నాలుగవ వార్డుకు చెందిన కుర్మ ప్రేమ్ రెడ్డి వెంటనే స్పందించి అత్యవసర సమయంలో 10వ సారి బ్లడ్ ఇవ్వడం జరిగింది.విషయం తెలుసుకున్నా 4వ వార్డు కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి 10 వ సారి రక్తదానం చేయడంపై అభినందనలు తెలిపారు. అదేవిధంగా జగిత్యాల పట్టణానికి చెందిన డాక్టర్ విశాల్ అనే వైద్య విద్యార్థికి డెంగ్యూతో బాధపడుతుండగా ప్లేట్లెట్స్ తీవ్రంగా పడిపోవడంతో అత్యవసరంగా ఏబి పాజిటివ్ రక్త కణాలు అవసరం ఉండడంతో సమాచారం తెలుసుకున్న రాయికల్ కు చెందిన పాత్రికేయుడు నాగమల్ల శ్రీకర్ స్పందించి రక్త కణాలు దానం చేశారు వైద్య విద్యార్థి ప్రాణాలు కాపాడారు ఈ సందర్భంగా ఆయనను జేఏసీ, ప్రెస్ క్లబ్ సభ్యులు,పలువురు నాయకులు అభినందించారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్సైబి.యాదయ్య.


**ప్రజా గొంతుక న్యూస్: ప్రతినిధి: సెప్టెంబర్ 24: షేక్ షాకీర్: నల్గొండ జిల్లా**



నల్లగొండ జిల్లా చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,అక్షర కంటి ఆసుపత్రి ఆప్టికల్స్ దేవరకొండ వారి సహకారంతో సోమవారం రోజు చింతపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కంటి వైద్య శిబిరాన్ని స్థానిక ఎస్ ఐ బి. యాదయ్య, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ జర్నలిస్టులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా, ప్రజలకు తన వంతు సహకారంగా ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలను వెలికి తీయడంతో పాటు ఇలాంటి సామాజిక కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మంది కంటి వైద్య పరీక్షలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కంటి వైద్యులు పలువురికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు, పలు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆంగిరేకుల నాగభూషణం పలువురు రాజకీయ నాయకులు,పత్రిక విలేకరులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నూతన టిపిసిసి అధ్యక్షుడికి "ఘన సన్మానం"

**కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో నూతన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించిన 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను శ్యామ్**



వరంగల్, సెప్టెంబర్ 24 (ప్రజా గొంతుక): హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో వరంగల్ నగరానికి చెందిన 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను శ్యామ్ టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం జన్ను శ్యామ్ మాట్లాడుతూ.. నూతనంగా టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే పేదలకు బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు సమయస్ఫూర్తిగా అందేలా నూతన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కృషి చేయాలని జన్ను శ్యామ్ నూతన అధ్యక్షుడిని వేడుకున్నారు. ఈ సందర్భంగా జన్ను శ్యామ్ తో వరంగల్ సిటీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా. బతుకమ్మ చీరల పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తాళ్ళపేట్,రాజుగూడ, నాగసముద్రం,మాకులపేట, లింగాపూర్ గ్రామాలాల్లో బతుకమ్మ పండుగ కానుకగా ఆడపడుచులకు చీరలు ప్రేమ్ సాగర్ రావు సోదరిమణులు రుక్మిణి సత్య శ్రీ పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి మండల కాంగ్రెస్ నాయకులు, నాయకురాళ్లు ,కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

# పి.డి.ఎస్.యు అర్ధ శతాబ్దోత్సవ సభల కరపత్రం ఆవిష్కరణ.

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**




పి.డి.ఎస్.యు అర్ధ శతాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంగా పి.డి.ఎస్.యు (50 వసంతాల) అర్ధ శతాబ్దోత్సవ సభల కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవిష్కరించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ మాట్లాడుతూ 1974 సం,,లో పి.డి.ఎస్. యూ ఏర్పడిందని, గత 50 సంవత్సరాల కాలంలో విద్య రంగ సమస్యలపై, శాస్త్రీయ విద్యా సాధనకై, సమ సమాజ స్థాపనకై, నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం, విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం పోరాడుతూ వస్తుందన్నారు. 50 ఏళ్ల లో జార్జ్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,కొలా శంకర్,చేరాలు, మారోజు వీరన్న,రంగవల్లి,యానాల విరరెడ్డి, లాంటి ఎందరో విద్యార్థి రత్నాలు తమ బిగిపిడికిలి జెండా కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారని అన్నారు. విప్లవ విద్యార్థి అమరవీరుల పోరాట వారసత్వాన్ని కొనసాగించాలని, సూర్యాపేట జిల్లా కేంద్రంలో అక్టోబర్ 4న, హైదరబాద్ లో ఠాగూర్ ఆడిటోరియం, ఉస్మానియా యూనివర్సిటీ లో 24న జరిగే పి.డి.ఎస్.యూ అర్ధ శతాభోత్సవ సభను పూర్వ, ప్రస్తుత పి.డి.ఎస్.యూ కార్యకర్తలు జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు షారోని, పవిత్ర, రాజేశ్వరి, సౌమ్య, మహేష్, నవీన్, తరుణ్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# జలమే జీవనాధారం నీరు లేనిదే సమస్త

# "జీవకోటికి మనుగడ లేదు"

**10వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రామదురై ఆదేశానుసారం**

**సికేఎం ప్రభుత్వ కళాశాలలో ఘనంగా ప్రపంచ నదుల దినోత్సవం**

**వరంగల్, సెప్టెంబర్ 24 (ప్రజా గొంతుక):**




సికేఎం గవర్నమెంట్ కళాశాలలో పదవ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రామదురై ఆదేశాల మేరకు కళాశాల ఎన్సిసి విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని నదుల యొక్క ఆవశ్యకతను నీటి యొక్క ప్రాముఖ్యతను గూర్చి కళాశాల ప్రాంగణం నుండి పోచమ్మ మైదాన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నీటి యొక్క ప్రాముఖ్యత పై ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. జలమే జీవనాధారం అని నీరు లేనిదే సమస్త జీవకోటికి మనుగడ లేదు ఒకప్పుడు పుష్కలంగా లభించే మంచినీటిని అభివృద్ధి పేరిట కలుషితం చేస్తున్నామని అవసరానికి మించి నీటిని వాడుతూ.. వృధా చేస్తున్నామని దీంతో సమీప భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు జరిగే రోజులు కూడా రానున్నాయి అనడంలో ఆశ్చర్యం ఏమీ లేదంటే అతిశయక్తి కాదేమో అని చెప్పడం జరిగింది. ఈ పరిస్థితి భవిష్యత్తులో రాకుండా మనకున్న నది వనరులను కలుషితం కాకుండా వాటిని పరిరక్షించుకోవాలంటే ప్రతీ సగటు మనిషి పూనుకొని మానవజాతి మనగడకే కాకుండా అన్ని జీవజాతులకు అతి ప్రాముఖ్యమైనటువంటి నదీ వనరులను వృధా కాకుండా, కలుషితం కాకుండా చూడాలని చెప్పడం జరిగింది. నదులలోని నీటిలో చెత్త చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు, ముఖ్యంగా ప్లాస్టిక్ వాటర్ బాటిల్, ఫ్యాక్టరీల నుండి వచ్చే రసాయనాలను, మరియు వివిధ జంతు కళేబరాలను మంచినీటి వనరులైనటువంటి నదులలో వేయకుండా ఈ అవగాహన కార్యక్రమాన్ని సీకేఎం కళాశాల ఎన్సిసి విద్యార్థులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, డాక్టర్ స్రవంతి, హరిబాబు, ప్రకాశం, సూపర్ ఇండెంట్ శ్రీనివాస్, కళాశాల ఎన్సిసి విద్యార్థులు టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ హాలియా స్కూల్లో పోషణ మాసం కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: సెప్టెంబర్ 24: షేక్ షాకీర్: హాలియా





నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం కేజీబీవీ హాలియా స్కూల్లో పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా 11 నుండి 18 సం ల ఆడపిల్లలకు రక్తపరీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ డీఈవో బిక్షపతి, ఎంఈఓ బాలు నాయక్ హాజరైనారు. ఆడపిల్లలు సమతుల ఆహారం తీసుకోవాలి. రక్తహీనతకు గురికాకుండా వారు తీసుకునే ఆహారంలో కచ్చితంగా ఆకుకూరలు ముఖ్యంగా మునగాకు, మరియు చిరుధాన్యాలు తప్పకుండా ఉండేలా చూసుకోవాలి.ప్రతిరోజు సీజనల్ వారీగా దొరికే పండ్లు తినాలి.అన్ని రకాల కూరగాయలు, పప్పు ధాన్యాలు పల్లీలు బెల్లం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని ప్రతిరోజు స్కూల్లలో ఇచ్చే రాగిజావ కూడా తప్పనిసరిగా తీసుకోవాలని దీంతోపాటు పరిశుభ్రమైన మంచినీరు, పరిశుభ్రతలు పాటించడం వలన రక్తహీనత గురి కాకుండా ఉంటారని చెప్పడం జరిగింది, తదుపరి బాలికలకు హెచ్ బీ టెస్ట్ చేసి సివియర్ మైండ్ నార్మల్ ఉన్న పిల్లలను గుర్తించడం జరిగింది వారికి ఐరన్ టాబ్లెట్స్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఏ సి డి పి ఓ సువర్ణ , డాక్టర్ రామకృష్ణ, ఆర్ బి ఎస్ కే నుండీ రజిత ,కేజీబీవి ప్రిన్సిపల్ హైమవతి ,సూపర్వైజర్ సరిత,అంగన్వాడి టీచర్లు ,కల్పన, ఏఎన్ఎం హెల్త్ స్టాఫ్,ఆశాలు. స్కూల్ టీచర్స్ మరియు పిల్లలు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకులంలో

# న్యూట్రిషన్ మాసోత్సవాలు



**ప్రతి ఒక్కరు న్యూట్రీషన్ పై**

**అవగాహన పెంచుకోవాలి**

**ప్రిన్సిపాల్ రమ కల్యాణి**

**ప్రజా గొంతుక న్యూస్**

**మంచిర్యాల, జిల్లా**



సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల లక్షెట్టిపేట ప్రిన్సిపాల్ రమ కల్యాణి అధ్యక్షతన న్యూట్రిషన్ నెలలో భాగంగా మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమ కల్యాణి మాట్లాడుతూ, ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ విద్యార్థులకు ఉద్యోగ శిక్షణ లో భాగంగా మాన్యువల్ నైపుణ్యాల కోసం సెప్టెంబర్ మొదటి వారంలో రక్త హీనత పై,రెండవ వారంలో ఎదుగుదల, పర్యవేక్షణ,నాలుగవ వారంలో పోషన్ భీ. పడై భీ. ఐదవ వారం పర్యావరణ పరిరక్షణ, ఎక్ పెడ్ మామకే నామ్, సెప్టెంబర్ నెలలో ఆహార పోషక విలువల ప్రాధాన్యతను వివరించే కార్యక్రమాలను నిర్వహించటం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి ప్రిన్సిపాల్ మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ఒకేషనల్ విద్యార్థులు పోషక విలువల ప్రాధాన్యతను వివరిస్తూ చేసిన ఎక్ పెడ్ మా కె నామ్ నాటక ప్రదర్శన, వారు చేసిన నృత్యాలు, ఉపన్యాసాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జూనియర్ వి.పి. శ్రీలత.సూపరిండెంట్ రామకృష్ణ,ఒకేషనల్ అధ్యాపకులు గీతాంజలి,దివ్య, వినయ్, సాయి శిరీష, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మార్కెట్ యార్డుకు సహాయ

# సహకారాలు అభివృద్ధికి కృషి చేస్తానని

**ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక**



వనపర్తి జిల్లా పెబ్బేరు మార్కెట్ యార్డుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని మండల అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.మంగళవారం ఉదయం పెబ్బేరు మార్కెట్ యార్డు కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి తన శు భాకాంక్షలు తెలిపారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 కే సిలిండర్, రూ. 18000 కోట్లతో వ్యవసాయ రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. పంట పండించే రైతులందరికీ రైతు భరోసా ఇచ్చేందుకు కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెబ్బేరు సంత ఆసియా లోనే అతిపెద్దది అని, దీనికి ఉన్న 30.20 ఎకరాల స్థలాన్ని ఎవరూ కబ్జా చేయకుండా ఫెన్సింగ్ చేయిస్తానని హామీఇచ్చారు.అంతకు ముందు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి స్వరన్ సింగ్ నూతన పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్పర్సన్ గా గౌని ప్రమోధిని గౌని పాండేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గా విజయవర్ధన్ రెడ్డి గోపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కమిటీ సభ్యులుగా ఎరపగ ఆంజనేయులు ,బత్తుల కవిత ,ఎరసాని రామన్ గౌడ్ ఎరాసాని నారాయణ,సయ్యద్ షాహీన్ బేగం సయ్యద్ హుస్సేన్ పీర్,పెద్దింటి రామకోటి పెద్దింటి సంజన్న,కృష్ణయ్య బుచ్చన్న, ఈ. నరసింహా నాయుడు తండ్రి శాంతన్న,మధుగాని శంకర్ మధుగాని సవరయ్య,కాట్రావత్ వెంకటేష్ నాయక్ కాట్రావత్ రామచంద్రయ్య,మోతే రాముడు మోతే బాలస్వామి, ఆర్. చంద్రకళ ప్రహ్లాద్,ఏటుకూరి బుచ్చయ్య ఏటుకూరి శేషయ్య శెట్టి,చైర్మన్ పీఏసీఎస్, శ్రీరంగాపురం జగన్నాథ నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు.మార్కెట్ శాఖ అధికారి స్వరన్ సింగ్, వనపర్తి మార్కెట్ యార్డు చైర్ పర్సన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ, పాలక వర్గ సభ్యులు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# 28న జాబ్ మేళా నిర్వహణ జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు.

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని స్టాఫింగ్ టైటాన్స్ కంపెనీ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 28న శనివారం రోజున ప్రభుత్వ ఐటిఐ కేంద్రం, పెద్దపల్లి నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్టాఫింగ్ టైటాన్స్ కంపెనీ హైదరాబాద్ లో 50 టెక్నీషియన్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని,ఏదైనా ఐటిఐ కోర్సు చదివిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 33 ఏళ్లు లోపు ఉండాలని తెలిపారు ఈ కంపెనీలో చేరిన వారికి వేతనం నెలకు 17 వేలు ఉంటుందని, ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 28న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో ఐటిఐ కేంద్రానికి వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రమదానంతో రోడ్డు గుంతలు పూడ్చిన

# మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు



**గంగారం ఎస్సై రవికుమార్ సహకారంతో**

**(ప్రజా గొంతుక) న్యూస్**

పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దానసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు గంగారం మండలం లో ప్రధాన రోడ్డు గుంతల మయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కరంగా మారగా పోలీసు వారి సహకారంతో శ్రమ దానం చేసి మంగళవారం లోతైన గుంతలను పూడ్చి ఇబ్బందులు తొలగించారు. దాదాపు రోడ్డు మీద ఉన్న మొత్తం లోతైన గుంతలు, వర్షానికి నీరు చేరి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉండేది. పరిస్థితులను గమనించిన గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, గంగారం ఎస్సై రవికుమార్ సహకారంతో జెసిపి మరియు ట్రాక్టర్ లతో మొరం పోయించి స్వయంగా శ్రమదానం చేసి గుంతలు పూడ్చి చదును చేశారు. మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్ల తన ఉదార స్వభావంతో స్పందించి తను సొంత డబ్బులతో అప్పటికప్పుడు మొరం తెప్పించి వర్షాలకు, నీటి నిలువలకు ఎలాంటి తావు లేకుండా, రోడ్డు బాగుండేలా గుంతలు పూడ్చి మొరం పోసి లేవలింగ్ చేయించారు. మండల అధ్యక్షుడై ప్రజల బాగోగులను కోరుకునే వ్యక్తిగా మరియు పోలీసుల శ్రమ దానం

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ. కలిసిన.

# పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మంగళవారం**





పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తో కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి.నితిన్ గట్కార్ని కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు జాతీయ రహదారుల చర్చించారు ఎన్ హెచ్ 63 జోడు వాగు రోడ్డు మరమ్మత్తులు లేక చాలా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తే ఒక కోటి 80 లక్షలు మరమ్మతులకు నిధులు మంజూరు చేయించారు.అలాగే నేషనల్ హైవే 63 పై జోడు వాగు దగ్గర కొత్త రోడ్ విస్తరణకు 100 కోట్లు మంజూరు చేసిన కేంద్ర మంత్రి మంజూరు చేశారని పేర్కొన్నారుఈ సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, , చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ పాల్గొన్నారు

# ఓటరు జాబితా బూత్ లెవల్ ఇంటింటి

# సర్వే పకడ్బందీగా చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**



తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు స్పెషల్ సమ్మరీ కింద బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటరు జాబితా పై సూచనలు చేశారు.ప్రతి పోలింగ్ స్టేషన్ కు బూత్ లెవల్ అధికారి ఉండాలని, ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించి కొత్త ఓటర్ల నుండి ఫారం 6 తీసుకోవడం, మరణించిన, శాశ్వతంగా తరలిపోయిన వారి వివరాలు ఫారం ,8 లేదా 7 లో తీసుకోవడం జరగాలని సూచించారు. బూత్ లెవల్ సుపర్వైజర్లు, ఏ . ఈ. అర్. ఒ లు పక్కగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ కొరకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉంచుకొని ఈ ఆర్. ఒ నెట్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. కొత్త ఓటర్ల ఎపిక్ కార్డులు ప్రింటింగ్ నిమిత్తం వివరాలు ఎప్పటికప్పుడు పంపించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించి వివరాలు సేకరించాలని ఆదేశించారు. మరణించిన లేదా శాశ్వతంగా తరలిపోయిన వారి పేర్లు జాబితా నుండి తొలగించేందుకు చర్యలు వేగవంతం చేయాలని ఆర్డీఓ ను ఆదేశించారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా ఉండేందుకు తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించార అదనపు కలక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ కిషన్ నాయక్, వనపర్తి తహసిల్దార్ చాంద్ పాషా, ఈ డి.యం. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**వనపర్తి జిల్లా ప్రజా గొంతుక**



కుటుంబానికి తాను ఎల్లవేళలా అండదండగా ఉంటారని భరోసా శ్రీరంగపురం మండలం నాగరాల గ్రామం సెంటర్ 1కు చెందిన పులేందర్ కుటుంబాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం పరామర్శించారు సోమవారం పులేందర్ కుటుంబం రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబాన్ని పరామర్శించారు కుటుంబం అధైర్య పడకూడదని కుటుంబానికి తను ఎల్లవేళలా అండదండగా ఉంటానని ఎమ్మెల్యే వారికి భరోసా కల్పించారు చిన్నారుల విద్యాభ్యాసం ఇందిరమ్మ ఇల్లు కుటుంబానికి కావాల్సిన అందే సదుపాయాలను ఏర్పాటు చేయిస్తామని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు సూచించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు ఈకార్యక్రమంలో శ్రీ రంగపురం, పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# టాస్క్ ఫోర్స్ పోలీసులు 62 క్వింటాల

# ప్రజా పంపిణీ బియ్యం స్వాధీనం

**ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి**



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వరంగల్ టాస్క్ ఫోర్స్ నెక్కొండ పోలీసు ఆధ్వర్యంలో చంద్రుగొండ సమీపంలో గల సంఘని సూరయ్య మల్లికార్జున రైస్ మిల్ లో సంయుక్తంగా దాడులు జరిపి సుమారు 62 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు రేషన్ బియ్యం అమ్మడానికి తీసుకువచ్చిన మరొక వ్యక్తి జటోత్ యాకూబ్ ఆర్కే తండా, చెన్నారావుపేట మండలం ఇద్దరి దగ్గర రెండు క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు అదే విధంగా బియ్యంతో పాటు టీవీఎస్ చాంప్ బండి ఒక వేయింగ్ మిషన్ స్వాధీన పరుచుకున్న రూ బియ్యాన్ని సివిల్ సప్లై వారికి అప్పగించి తదుపరి విచారణ చేసి కేసు నమోదు చేస్తామని ఎస్సై మహేందర్ తెలిపారు

# డాక్టర్ చందన ఆధ్వర్యంలో వైద్య శిబిరం.

**ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్**




మంగళవారం రోజున జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అర్బన్ ఏరియా లోని జమ్మికుంట -1 సబ్ సెంటర్ పరిధిలోని 27 వ వార్డ్ ఎంప్లాయిస్ కాలనీలో డాక్టర్ చందన, ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 45 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఐదుగురు జ్వర పీడితులను గుర్తించి వారి రక్త నమూనాలను సేకరించి వ్యాధినిర్ధారణ కొరకు ల్యాబ్ కి పంపించారు. వ్యక్తి గత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరంను హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు పరిశీలించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ చందన, సూపర్ వైజర్ రత్నకుమారి, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం లు సాజీదా పర్వీన, రాధ మరియు ఆశాకార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# మంచినీటి శిక్షణ కార్యక్రమం

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా,ఆర్డబ్ల్యూఎస్ చౌటుప్పల్ గ్రామ మంచినీటి సహాయకులకు (వాటర్ మెన్) నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా మంగళవారం నాడు ప్రారంభించడం అయినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీఫ్ (ఏసి ఎల్ పి) గంగాధర్ కార్యనిర్వాహక ఇంజనీర్ మిషన్ భగీరథ( ఇంట్రా) భువనగిరి డివిజన్ కరుణా కరణ్ కార్యనిర్వాక ఇంజనీర్ మిషన్ భగీరథ( గ్రీడ్) లక్ష్మీనారాయణ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ సబ్ డివిజన్ చౌటుప్పల్ దీన్ దయాల్ రావు డివిజనల్ పంచాయతీ అధికారి ప్రతాప్ నాయక్ మరియు సహాయక కార్యనిర్వాహక అధికారి విశాల్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ ఫర్ మండలంలోని అన్ని గ్రామ మంచినీటి సహాయకులు అందరూ హాజరైనారు సోమవారం రోజున వీరికి రామ నర్సయ్య సిహెచ్ మల్లయ్య లచే శిక్షణ ఇవ్వబడుతుంది ఈ నాలుగు రోజుల శిక్షణలో మొదటి రోజు చేతిపంపు గురించి మంగళవారం ప్రారంభమైంది. రెండవ రోజు ఫ్లమ్మింగ్ మూడో రోజు మోటార్ రిపేరింగ్ నాలుగవ రోజు నీటి నాణ్యతను రక్షించడంపై , ప్రతి రోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణఇవ్వబడును.

# నిజాయితీగా ప్రజలకు “సేవలందించాలి”

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**
**వరంగల్, సెప్టెంబర్ 24 (ప్రజా గొంతుక):**



వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలకు నిజాయితీగా సేవలందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. ఇటీవల శిక్షణ పూర్తిచేసుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు కేటాయించబడిన 19మంది నూతన ట్రైన్ ఎస్సైలు మంగళవారం వరంగల్ పోలీస్ కమీషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. యూత్ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న సబ్ ఇన్స్పెక్టర్లను సీపి అభినందించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించే అవకాశం కేవలం పోలీసులకు మాత్రమే ఉంటుందని, అలాంటి పోలీసు ఉద్యోగాల్లో చేరినందుకు ప్రతీ ఒక్కరూ.. గర్వపడాలని ప్రజలకు సేవలందిస్తూ.. పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# తహాశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన

## 50 నుండి 61 మధ్య వయసుగల వీఆర్ఏలు

**కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని వినతి**
**ప్రజా గొంతుక న్యూస్ రాయికల్**



గత ప్రభుత్వం వీఆర్ఏ ల సర్దుబాటు కోసం ఇచ్చిన జీవో 81 ,85,98 వలన ప్రమోషన్ పొంది 55 %శీ% 61 వయస్సు మధ్య గల వృద్ధ వీ ఆర్ ఎ కుటుంబాలు తెలంగాణ రాష్ట్రం లో దాదాపు గా 2500 దళిత కుటుంబలు రోడ్డున పడ్డాయ్ , తక్కువ సర్వీస్ చేసి ,ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండానే పదవి విరమణ పొందుతూ ఉన్న ఒక్క ఆర్థిక వనరు కొలిపోయి కుటుంబ పోషణ భారం అయ్యి తినడానికి తిండి లేక రోడ్డున పడ్డే పరిసితి ఏర్పడింది ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 600 మంది రిటర్మెంట్ అయ్యారు ఇంకా ఇతర సమస్యల తో కూడా బాధ పడుతున్నాం కావున మీరు మా యందు మానవీయ కోణంలో ఆలోచించి, మేము 100 ల సంవత్సరాలు గా గ్రామాల్లో చేస్తున్న వేట్టి చాకిరిని గుర్తించి గత ప్రభుత్వం లో జరిగిన అన్యాయన్నీ రెవెన్యూ శాఖ మంత్రి తో ఈ నెల 29 వ తేదీన జరిగే సమావేశంలో మా సమస్య గురించి వారికి వివరించి ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వందృష్టి కి తీసుకవెళ్లి తక్కువ సర్వీస్ చేసి ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా రిటర్మెంట్ అవుతు రోడ్డున పడుతున్న 55 నుండి 61 వయస్సు మధ్య గల పూర్వ వీఆర్ఏ 2500 ల స్థానంలో వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా చేసి మా దళిత కుటుంబలకు న్యాయం జరిగే విధంగా చూడాలి అని 55 నుండి 61 వయస్సు మధ్య గల పూర్వ వీఆర్ఏలు రాష్ట్ర వ్యాప్తంగా వినతిపత్రలు అందజేశారు అందులో భాగంగా రాయికల్ మండల వీఆర్ఏల తరపున తహాశీల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది అని బెక్కం లక్ష్మణ్, కొల్లూరి భీమయ్య తెలిపారు.

# నల్లగొండలో మార్వాడి షాపులపై తిరుగుబాటు చేసిన

# స్థానిక వ్యాపారస్తులు.

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధిబీసెప్టెంబర్ 24: షేక్ షాకిర్ :నల్గొండ జిల్లా**




నల్లగొండ లో నాణ్యతలేని వస్తువులను అతి.తక్కువ ధరలకే.కస్టమర్లకు అంటగట్టి.సొమ్ము చేసుకుంటున్నారని.ఆరోపణ..మార్వాడి సభ్యులతో మాట్లాడే క్రమంలో జరిగిన సంఘర్షణ..లోకల్ వ్యాపారస్తుడికి.గాయాలు...ఇరుపక్షాల వారు స్థానిక టూ టౌన్ పిఎస్ లో ఫిర్యాదులు.కేసు నమోదు చేసుకుని విచారిస్తున్న టూ టౌన్ ఎస్ఐ రావులనాగరాజు.మార్వాడీల ఆగడాలకు నిరసిస్తూ నల్లగొండ మొబైల్స్ యూనియన్ ఆధ్వర్యంలో నేడు మొబైల్ షాపులు బంద్.ప్రకటన.భారీ ర్యాలీతో మంత్రి కోమటిరెడ్డి కలసి వినతి పత్రం అందజేసిన మొబైల్ యూనియన్ సభ్యులు..

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన చౌటుప్పల్ త్రిబుల్ ఆర్ బాధితులు

**ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్**



మాజీమంత్రి హరీష్ రావును కలిసి తమ గోడు వెళ్లబోసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో త్రిబుల్ఆర్ బాధితులు, రైతులుసీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు ఎవరూ కూడా తమ బాధను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల హామీలో చెప్పిన విధంగా కాంగ్రెస్ మాట నిలుపుకునే వరకు బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.ప్రభుత్వం దిగిరాకుంటే బాధితుల పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బాధితులకు కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ చేత హామీ ఇప్పించి ఇప్పుడు మాట మార్చడం దౌర్భాగ్యం.ఇదెక్కడి న్యాయం.ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత ఒక మాట నా..?మాట మార్చడమే మీ విధానమా? ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్దతా అని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్యాలయంలో మేనేజర్ లతో సమావేశం ఏర్పాటు చేసిన రాయల

**ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం**



రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్యాలయంలో జనరల్ మేనేజర్స్, రీజినల్ మేనేజర్, మరియు జిల్లాల్లోని గోదాముల మేనేజర్ లతో సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు చేశారు. గోదాముల్లో నిల్వలతో పాటు వాటి నిర్వణ సక్రమంగా జరగాలని వారిని ఆదేశించారు. నిలువలపై ఎప్పటికప్పుడు రికార్డు లు సక్రమంగా నిర్వహించాలని ఆయన చెప్పారు.గోదాముల్లో ఎవరైనా అధికారులు అవినీతికి పాల్పడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యండి. కోర్రా లక్ష్మి జనరల్ మేనేజర్ మాలతి జయ ప్రకాష్ రెడ్డి రమణమూర్తి రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

# మేఘన్న అభయస్తం భరోసా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక వనపర్తి జిల్లా కేంద్రంలో**



6 వ.వార్డు లో మరణించిన పెంటన్న కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో 6 వ వార్డుకు చెందిన పెంటన్న అనారోగ్యం బాగు లేక నిన్నటి రోజున మరణించడం జరిగింది స్థానిక జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది మన్యం లడ్డు అఖిల్ చంద్ర కలిసి మరణించిన పెంటన్న కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింద

# కొత్త ఎలివేట్ అపెక్స్ ఎడిషన్ కార్ విడుదల

**ముఖ్యఅతిథిగా హాజరైన గ్రీన్ హెూండా కపిల్ మోటార్స్ ఎండి కపిల్ ప్రసాద్**

**వరంగల్, సెప్టెంబర్ 24 (ప్రజా గొంతుక):**




గ్రేటర్ వరంగల్ పరిధి 47వ డివిజన్ వరంగల్ ఆటోనగర్ లో ఉన్న గ్రీన్ హెూండా కపిల్ మోటార్స్ లో కొత్త ఎలివేట్ అపెక్స్ ఎడిషన్ కారును గ్రీన్ హెూండా కపిల్ మోటార్స్ ఎండి కపిల్ ప్రసాద్ మంగళవారం మార్కెట్ లోకి విడిదల చేసారు. ఈ సందర్భంగా ఎండి కపిల్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ వెహికల్ 1 లో అపెక్స్ లోగో రియర్ ఎంబ్లామ్ 2 బ్లాక్ సిల్వర్ ఫ్రంట్ రియర్ సైడ్ స్పాయిలర్స్ 3 డ్యూయల్ టోన్ ఐవరీ అండ్ బ్లాక్ ఇంటీరియర్స్ 4 అపెక్స్ ఎడిషన్ సిగ్నేచర్ సీట్ కేవర్స్ 5 ఏడు రంగులతో%వవ% కారు ధర ఎక్స్ షోరూమ్ 12.71 లక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వివేక్ జిఎం సారంగ్ మేనేజర్ పరమేష్ రాకేష్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఇద్దరు యువతులు మృతి

**ప్రజా గొంతుక సెప్టెంబర్ 24**

**అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి**





అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం జగ్గారం గ్రామంలో పిడుగుపాటుకు ఇద్దరు యువతులు మృతి చెందడం మృతి చెందిన యువతులు వివరాలు ఈ విధంగా ఉన్నాయి.సున్నం అనూష 23,కట్టం నాగశ్రీ 23. మృతి చెందగా మడకం సీతమ్మ పరిస్థితి విషమంగా ఉన్నది.స్దానికులు తెలిపిన వివరాల ప్రకారం జగ్గారం గ్రామములో కౌలు వ్యవసాయం చేస్తున్న రవి రాజు చేనులో పనులకు వెళ్లారు.కూలీల సమీపంలో పిడుగు పడటంతో గమనించిన స్థానికులు హుటాహుటిన సత్తుపల్లి లోని విజేత వైద్యశాల కు తరలించారు.అనూష,నాగశ్రీ లు మృతి చెందగా,సీతమ్మని మెరుగైన వైద్యంకోసం ఖమ్మం వైద్యశాలకు తరలించటం జరిగింది.

# మహిళలు అదనపు ఆదాయం పెంచుకోవాలి: మోహన్

**శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 24:**



మహిళలు అదనంగా ఆదాయం పెంచుకోవడానికి ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మోహన్ అన్నారు. శివంపేటలో మహిళ సమైక్య వార్షికోత్సవ అధ్యక్షురాలు నవనీత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గత ఏడాది సాధించిన ప్రగతి వచ్చే ఏడాదికి ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు.సెప్టెంబర్ నెల పోషక మాసం సందర్భంగా మహిళలతో పోషణ ప్రతిజ్ఞ చేయించారు.

# జీవో 25 రద్దుకై ప్రైమరీ స్కూల్ టీచర్ల సమావేశం .

**ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్**



జమ్మికుంట మండలంలోని ఎమ్మార్సీ నందు జమ్మికుంట మరియు ఇల్లందకుంట మండలాల్లో పనిచేస్తున్న ప్రైమరీ స్కూల్ టీచర్స్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.బడుగు బలహీన వర్గాల పిల్లలు వస్తున్న పాఠశాలలో 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు భోదించాలనే జీవో 25 ను తక్షణమే రద్దు చేయాలని ,విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ఐదో తరగతి వరకు ఐదు ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని, ఎస్ జి టీ లకు తక్షణమే ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగించాలని , నవంబర్లో నిర్వహించే నాస్ పరీక్షల ఫలితాలపై కూడా ఈ జీవో ప్రభావం పడుతుందని, పిఆర్సి లో ఎస్ జి టీ లకు స్కూల్ అసిస్టెంట్లకు ఉన్న వ్యత్యాసాన్ని ఈ పి ఆర్ సి లో తొలగించి ఎగ్జిట్ లకు న్యాయం చేయాలని మొదలైన డిమాండ్లతో ఈరోజు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. తిరిగి తేదీ 25 -9 -224 గురువారం రోజు సాయంత్రము ఇల్లందకుంట ,జమ్మికుంట మండలంలోని ప్రైమరీ పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడు పాల్గొనే విధంగా కార్యాచరణను రూపొందిస్తామని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడిగా

**గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక**

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**



ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడిగా గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆర్యవైశ్య మహాసభ ఆదేశాలు మేరకు జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలలో భాగంగా మంగళవారం రోజున నామినేషన్ ఉండగా,డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆగిరి వెంకటేష్, ఎన్నికల పర్యవేక్షకులు ఈరుకుల రామకృష్ణ ప్రకటించారు.ఈ ఎన్నికలు జనగామ జిల్లా పూర్వ అధ్యక్షుడు పార్శికమల్ కుమార్ మరియు వారి బృందం చే నిర్వహించబడినది.ఈ కార్యక్రమాలకు జనగామ జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు,కోశాధికారులు, ఓటర్లు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జైన రమేష్,కోశాధికారి అయితా బుచ్చిబాబు,ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు జొన్నల రాజేశ్వర్,మాజీ అధ్యక్షులు మహంకాళి హరిచంద్ర గుప్త,పజ్జూరి గోపయ్య,పోకల లింగయ్య,పజ్జూరి జయహరి,అరుగుల శ్రీనివాస్,గట్టు వెంకన్న,బిజ్జాల నవీన్,శర్విరాల ఉపేందర్,శ్యామ్ శెట్టి రవీందర్,బెజగం బిక్షపతి, పోకల శివకుమార్,గంగిశెట్టి హనుమంతరావు,వంగవీటి అశోక్ కుమార్,పొద్దుటూరు గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ కు స్నేహితులు అభిమానులు పూర్వ అధ్యక్షుల బృందం శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో అగ్ని వీరువాయులుగా...

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో అగ్ని వీరువాయిలుగా పనిచేయుటకు గాను పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని స్వరూప గార్డెన్ లో ఈనెల 26వ తేదీన యువతి యువకులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో అగ్ని వీరువాయులుగా సెలెక్ట్ అవడం కోసం ఇంటర్మీడియట్ లో 50 శాతం మార్కులతో పాసైన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని కనీస వయసు 17 1/2 సంవత్సరాల నుండి 21 సంవత్సరాల గలవారు అర్హులని మరియు డిగ్రీ చదువుతున్న విద్యార్థులు కూడా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగానేనుంటాను.



**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు.**

**శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 24:**

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని గోమారంలో జరిగిన సంఘటన పై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. మంగళవారం నాడు మాజి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు శివంపేటలోవిలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి బిఅరెస్ పార్టీ పది సంవత్సరాలలొ చేసిన అరాచకాలపై పోరాటం చేసి బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడని చమత్కరించారు. రాష్ట్ర నలుమూలల తిరిగి బిఆర్ఎస్ పార్టీని కోలుకోలేని పరిస్థితికి తీసుకొచ్చాడని మైనంపల్లి హనుమంతరావు మండిపడ్డారు.గత రెండు రోజుల క్రితం శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో జరిగిన వినాయక నిమజ్జనంలో ఎలాంటి గొడవ జరగలేదని, ఇరు పార్టీల నాయకులు కార్యకర్తల మధ్య తోపులాట మాత్రమే జరిగిందని ఆయన అన్నారు. ఈ చిన్న విషయాన్ని కొన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన మీడియా భూతద్దంలో పెట్టి చూపిచ్చిందని ఆయన పేర్కొన్నారు. అలాంటి యూట్యూబ్ ఛానల్స్ కి, రాజకీయ పార్టీల తొత్తు చానల్స్ కి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఇకపోతే సిద్దిపేటలో హరీష్ రావు, సిరిసిల్లలో కేటీఆర్ బావ బామ్మర్దులు జాగ్రత్త ఉండాలని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి పైన లేని పోని ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిరగబడితే బావ బామ్మర్ది బజార్లలో తిరగలేరని ఆయన హెచ్చరించారు. నిన్న హైదరాబాదులో హరీష్ రావు మాట్లాడిన సందర్భంలో వల్గర్ లాంగ్వేజ్ మాట్లాడారని అలాంటి మాటలు మాట్లాడడం రాజకీయ నాయకులకు శ్రేయస్కరం కాదని ఆయన హిత బోధ చేశారు. గోమారంలో జరిగిన చిన్న విషయాన్ని రాష్ట్ర మొత్తం మారు మోగే విధంగా మీడియా బిఆర్ఎస్ పార్టీకి సహకరించిందని పరొక్షంగా అన్నారు. నమస్తే తెలంగాణ పేపర్ ఫ్రంట్ పేజీలో చాట భారతం రాసిందని అదొక సమస్యనా అని ఆయన ప్రశ్నించారు. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలొ పెట్టి పెద్ద సమస్యగా చేయాలని చూస్తున్నారని విమర్శించించారు. హరీష్ రావు కి చెప్తున్నా అరేయ్ హరీష్ రావు చిన్న విషయానికి గోమారం కి వచ్చే అవసరమా అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మాధవరెడ్డి ఎవరయ్యా నీ పార్టీలో పనిచేసి నిన్నటిదాకా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా చేశాడు కదా, సుధీర్ రెడ్డి ఏమో బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షునిగా పనిచేశాడు.కదా వీరిద్దరు పార్టీ మారగానే గూండాలు గా అయిపోయారా ఏం మాట్లాడుతున్నావ్ అని ప్రశ్నించారు. నర్సాపూర్ ఏరియా ఫీస్ ఫుల్ గా ఉంది రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ సహకరించిందని అన్నారు. సిద్దిపేటలో గత 40 సంవత్సరాలుగా వారే పరిపాలిస్తున్నారని తాను సిద్దిపేట మీద దృష్టి పెట్టానని ఆయన అన్నారు. ఇలాగే కొనసాగితే బావా, బామ్మర్దుల ను టార్గెట్ చేయ వలసిందిగా కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పడవ మునిగిపోయే పరిస్థితి ఏర్పడిందని, ఇంకో ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తామంటే బిఆర్ఎస్ పార్టీ మొత్తం ఖాళీ అయిపోతుందని ఆయన చమత్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను స్టార్ట్ చేసినమా లేదా అని ప్రశ్నించారు. అందులో ఏదైనా సమస్య ఎదురైతే ప్రశ్నించేది మీరే కదా అని ఆయన అన్నారు. చిన్న మండలాలు ,చిన్న జిల్లాలు చేశారు ఎక్కడికి అక్కడ లీడర్లను అనుగదొక్కే ప్రయత్నం చేసింది మీరే కాదా అని ప్రశ్నించారు., ఖమ్మం లో ఉన్న లీడర్లు ఇద్దరు కష్టపడ్డారు రా బై నువ్వు ఖమ్మం పోయినప్పుడు రైస్ మిల్లర్ దగ్గర డబ్బులు వసూలు చేసి మీటింగ్ పెట్టిన పరిస్థితి మీది అని ఘాటుగా విమర్శించారు. ఖమ్మంలో మాట్లాడి కాంగ్రెస్ పార్టీలో ఇద్దరి పెత్తనం అంటావ్, అటు నల్గొండలో పోతే కోమటిరెడ్డి బ్రదర్స్ పెత్తనం సాగిస్తున్నారు అంటావు, అరే మీ కుటుంబమే కదరా బై నాయకులను చీల్చింది అని విమర్శించారు. దానం నాగేందర్ దీనికి ఉదాహరణ అని ఆయన అన్నారు. దానం నాగేందర్ తాను అన్నదమ్ముల్లాగా ఏ పార్టీలో ఉన్నా కలిసిమెలిసి పనిచేస్తాం కలిసే ఉంటాం, మదన్ రెడ్డి ని తండ్రి లాగా భావిస్తాం అని చెప్పారు. రాహుల్ గాంధీని ఒక వెధవ ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతున్నాడు వారి ఫ్యామిలీ చేసిన త్యాగం మరువ లేనిదని తెలియజేశారు. ప్రియాంక గాంధీ , సోనియాగాంధీ వారెప్పుడో ప్రధాని కావాలనుకుంటే అయ్యేవారని అలాంటి పదవులను తృణప్రాయంగా వదిలిపెట్టిన ఫ్యామిలీ అది అని ఆయన తెలిపారు. ఇప్పటికైనా లేనిపోని ఆరోపణలు చేయకుండా ప్రజా సమస్యల మీద కార్యక్రమాలు చేసుకోవాలని ఆయన హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచిసుదర్శన్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా, గోమారం మాధవరెడ్డి, గోమారం సుధీర్ రెడ్డి,కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మరియు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కారం మానసకి ప్రొస్తేటిక్

## లింబ్ కృత్రిమ కాలు ఏర్పాటు



**ప్రజా గొంతుక సెప్టెంబర్ 24 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి**

అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలము లో అత్యంత మారుమూల గ్రామమైన పాత గుండాలపాడు గ్రామం లో నిరుపేద ఆదివాసీ కుటుంబానికి చెందిన కారం మానస తండ్రి కారం వెంకటేష్ చిన్నప్పటి నుండి ఎంతో చలాకిగా ఉండి చదువులలో ముందుండేది ఎనిమిదోవ తరగతిలో ఉండగానే అంతుచిక్కని వ్యాధితో కాలు సెప్టిక్ అయ్యి కొంతకాలానికి ఇంటర్ చదువుతుండగా 2022 సంవత్సరములో కాలు తీసివేయవలసి వచ్చింది. ఈలోగా ఇంజనీరింగ్ సీట్ సాధించినప్పటికి ఆర్థిక ఇబ్బందులు కు తోడు వైఖల్యం తొడవడముతో మానసికముగా క్రుంగి చదువు మానివేసి ఇంటివద్దనే ఉంటుండగా గత ఏడాది చలికాలములో ఆ గ్రామానికి రగ్గులు అందించేందుకు పీపుల్స్ హెల్పింగ్ చిల్డ్రన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆ గూడెనికి వచ్చిన ములకలపల్లి గ్రామ వాసి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పుష్పాల రామారావు గమనించి ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆమెను ఇంజినీరింగ్ చదివేల తల్లిదండ్రులను ఒప్పించి మరొకవైపు ఆమెకు ప్రొస్తేటిక్ లింబ్ కృత్రిమ కాలు నాణ్యమైంది కావాలంటే లక్షకు పైగా ఖర్చు రావడముతో తనకు పరిచయమున్నా స్వచ్ఛంద సంస్థలను సంప్రదించి పినపాకకు చెందిన సామాజిక కార్యకర్త తోలేం శ్రీనివాస్ సహకారంతో విజయవాడకు చెందిన శ్రీనివాసరావు గారి ఆర్థిక సహాయముతో హైదరాబాద్ లోని ఎవల్యూషన్ ప్రొసెస్టిక్ లింబ్స్ సంస్థ ప్రతినిధి జన్ను నాగరాజు సహకారముతో ఆమెకు విదేశాలనుండి దిగుమతిచేసుకున్న సుమారు లక్షరుపాయల వ్యయముతో ఆధునాతనమైన ప్రోస్టేటిక్ లింబ్ ను సోమవారం హైదరాబాద్ లో అమర్చడముతో ఆమె ప్రస్తుతము సాధారణంగా నడుస్తూ ఇంజినీరింగ్ చదువు కొనసాగిస్తున్నది.కారం మానస కుటుంబం యొక్క స్థితిగతులు గమనించి తనకు కృత్రిమకాలు అందించేందుకు కృషి చేసిన ఖమ్మం రూరల్ ఎస్ ఐ పుష్పాల రామారావుకు మరియు దాతకు కారం మానస ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# దాడులతో ఎమ్మెల్యే సునీత రెడ్డి

# మనోధైర్యాన్ని దెబ్బ తీయలేరు: కేటీఆర్.



**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 24 :**

మెదక్ జిల్లా. శివంపేట మండలం, గోమారంలోని బిఆర్ఎస్ ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి ఇంటిపై జరిగిన దాడి విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ సునీత లక్ష్మారెడ్డి తో మాట్లాడారు. గోమారంలో తన ఇంటిపై జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. దాడులతో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మనోధైర్యాన్ని దెబ్బతీయలేరు. అని కేటీఆర్ ఆమెకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని తెలిపారు.

# మృతురాలు కుటుంబానికి భాస్కర్ గౌడ్ ఆర్థిక సాయం



**ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్**

దోమ మండల పరిధిలో ని అయినాపూర్ గ్రామంలో చాకలి రామమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. అయినాపూర్ మాజీ సర్పంచ్ ఈడిగి యాదమ్మ జ్ఞాపకార్థం అయినాపూర్ గ్రామ సమాజ సేవకులు అయినటువంటి భాస్కర్ గౌడ్, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఈడిగి రవికుమార్ గౌడ్, గుడ్ల రాములు, చాకలి అంజిలయ్య, చాకలి శ్రీనివాస్, చాకలి వేణు, చాకలి వెంకటయ్య, చాకలి సాయిలు, చాకలి బాబు, చాకలి రామచంద్రయ్య , మంగళి బిచ్చన్న, బైంయిండ్ల నరిసిములు, బొర్రా మొగులయ్య , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కార్మిక హక్కుల సాధనకు

# పోరాటాలే మార్గం




**ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు పిలుపు**

**ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**

కార్మికులు తమ హక్కులను సాధించుకోవడానికి ఏకైక మార్గం పోరాటాలే అని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు పిలుపునిచ్చారునేడు శంషాబాద్ పట్టణంలోని ఎలైట్ హొటల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న ఎన్నో కార్మిక హక్కులను నేటి నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాసిందని వాటిని తిరిగి పొందడానికి కార్మికులు సమరశీల పోరాటాలు నిర్వహించడం తప్ప మరో మార్గం లేదని ఆయన అన్నారు44కార్మిక చట్టాలను మార్చి కోడ్ లను తీసుకొచ్చి సమ్మె చేసే హక్కు సంఘం పెట్టుకునే హక్కు ఎత్తివేసి కార్మిక బ్రతుకులను కార్పొరేట్ సంస్థల కాళ్ళ దగ్గర పెట్టిన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని పోరాటాల ద్వారానే ఎదుర్కోవాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారుఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలు నేటి సమాజానికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని ఆయన విమర్శించారుకార్మిక వర్గం పోరాటం ద్వారానే తమ హక్కులను కాపాడుకోవడం జరుగుతుందని దానికి ఈ సమావేశాలు ఒక వేదిక కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ సమావేశంలో ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు సీతారామయ్య రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రేమ్ పావని సింగ్ నర్సింగ్ రావు పల్లా దేవేందర్ రెడ్డి ఓరుగంటి యాదయ్యఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి జిల్లా నాయకులు దత్తు నాయక్ కే చందు యాదవ్ వనంపల్లి జైపాల్ రెడ్డి వడ్ల సత్యనారాయణ ఎస్ మల్లేష్ హరి సింగ్ నాయక్ సామిడి శేఖర్ రెడ్డి టి నరసింహారెడ్డి వెంకన్న రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ తాత్కాలిక

# ప్రధాన కార్యదర్శిగా ఏబూసి సంపత్




**ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా జమ్మికుంట పట్టణానికి చెందిన ఏబూసి. సంపత్ ను కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా నాయకులు అరికిల్ల భానుచందర్, దొడ్డ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రధాన కార్యదర్శిగా ఉన్న అయిత రాధాకృష్ణను తొలగిస్తున్నట్లు వారు ప్రకటించారు. నియోజకవర్గంలోవర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తూ సమస్యల పరిష్కార దిశగా ప్రతి ఒక్క జర్నలిస్టు పనిచేయాలని అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశం లో నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్, సహాయ కార్యదర్శి ఎండి ఖాజా ఖాన్, కోశాధికారి దయ్యాల సుధాకర్, కమిటీ సభ్యులు సంతోష్, రాజేంద్రప్రసాద్, రవికృష్ణ, పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన "కేతిరి"



మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సోదరుడు రవికుమార్ మృతి చెందగావారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కేతిరి రాజశేఖర్

వరంగల్, సెప్టెంబర్ 24 (ప్రజా గొంతుక):

తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నయ్య నన్నపునేని రవికుమార్ శనివారం మరణించగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే నరేందర్ నివాసానికి చేరుకొని అతనిని తన కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ ఉద్యమకారుడు వరంగల్ జిల్లా కేతిరి రాజశేఖర్, 20, 21వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్, జూపాక అనిల్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.

# ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా



## కోయిలగూడెం పీపల్ పహాడ్ గ్రామాల మధ్య రోడ్డు గుంతలమయం

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లోని కోయలగూడెం, దేవలమ్మ నాగవరం, పీపల్ పహాడ్ గ్రామం మధ్య రోడ్డు అంతా గుంతల మయంగా తయారయింది ఈ యొక్క రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా చెడిపోయి ఉన్నది. ఈ యొక్క దారి గుండా అల్లాపురం గ్రామం పరిధిలోని సరళ మైసమ్మ అమ్మవారి దేవాలయానికి, అదేవిధంగా ఇబ్రహీంపట్నం పోవడానికి ఇదే ప్రధాన రహదారి, ప్రతిరోజు కొన్ని వేలమంది ఈ దారి గుండానే ప్రయాణం చేస్తుంటారు. ప్రతి ఒక్కటి వాహనాలు ఈ దారి గుండా పోతూ ఉంటాయి. అదేవిధంగా కాలేజీ వెళ్లే విద్యార్థులు ఉద్యోగస్తులు కార్మికులు ప్రతి ఒక్కరు కూడా వెళ్లడానికి ప్రధాన రహదారి ఈ దారే, కానీ కొన్ని సంవత్సరాలుగా ఈ దారి పాడైపోయి ప్రయాణికులకు అనేక రకాలుగా అసౌకర్యకరంగా మారింది. కొన్ని కొన్ని సార్లు ఆ గుంతలలో పడి ప్రమాదాల బారిన పడి అనేకమంది ఆసుపత్రులు పాలు అయినవారు ఉన్నారు. ఎన్నిసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న ఈ యొక్క రోడ్డును పట్టించుకున్న నాధుడే లేకుండా పోయినాడని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారనీ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పీపల్పాడు గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త జిన్నమోని బుగ్గ రాములు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల బాగోగులను అర్థం చేసుకొని ఈ యొక్క రోడ్డును బాగు చేయించే బాధ్యత ప్రజా ప్రతినిధులు తీసుకోవాలని ఆయన కోరారు. అధికారులు ఈ దారి గుండా ప్రయాణం చేసి రోడ్డు పరిస్థితి పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపి ఈ రోడ్డును బాగు చేయించాలని ఆయన కోరారు.

# చిన్న వానకే చెరువును తలపిస్తున్న జమ్మికుంట రోడ్లు

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



ఆకస్మిగంగా పడిన చిన్న వానకే జలమయమైన రోడ్లు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఫర్టిలైజర్ లైన్ పాత వ్యవసాయ మార్కెట్ రోడ్డు గల ఐసిఐసి బ్యాంకు సమీపంలో చెరువును తలపించేలా రోడ్లన్నీ జలమైపోయాయి. నాళాలు సరిగ్గా లేకపోవడం వల్లనే ఇలా రోడ్ల మీద నీరు నిలిచిపోయి వాహనదారులకు పాదాలకు ఇబ్బందికరంగా మారుతున్న గాని స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు గాని ప్రభుత్వ అధికారులు కానీ పండించుకోవడం ఏంటని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పాలక వర్గం స్పందించి నాళాలను నీరు వెళ్ళే విధంగా చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపాలిటీ అధికారులపై ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతిసారి వర్షం పడిన సమయంలో కాలనీ వాసులు ఇబ్బంది గురికావడం జరిగింది. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

# ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సమావేశం,

## ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి:



సన్మానించిన మోడల్ స్కూల్ మాజీ చైర్మన్ రేండ్ల సంతోష్.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు సెప్టెంబర్ 24: విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేసిన ఉపాధ్యాయుల సేవలు మరువలేని అని చల్వాయి మోడల్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ రేండ్ల సంతోష్ పేర్కొన్నారు.గోవిందరావుపేట మండలం లోని, చల్వాయి మోడల్ స్కూల్ నుండి, 19 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లినందున వారికి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయగా, నూతన ప్రిన్సిపాల్ రామ్ చందర్ అధ్యక్షతన జరగగా, పాఠశాల నుండి ఒకేసారి 19 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడం పై విద్యార్థులు, ఉపాధ్యాయులు 11 సంవత్సరాలు గా విద్యా బోధనలు అందించి బదిలీపై వెళ్లడాన్ని విద్యార్థులు ఎంతో బాధపడ్డారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ మాజీ చైర్మన్ రేండ్ల సంతోష్ 19 మంది ఉపాధ్యాయులకు ఘనంగా శాలువాలతో సన్మానించి సత్కరించారు. అదేవిధంగా నూతన ప్రిన్సిపాల్ కు రామ్ చందర్ ను, మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ హరిత ను మరియు అటెండర్, స్వీపర్లు అయినా అటువంటి భూమయ్య దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించిన రేండ్ల సంతోష్ మాట్లాడుతూ, పాఠశాలకు 10/10 ర్యాంకులే కాకుండా ట్రిబుల్ ఐటీ బాసర లలో సీట్లే కాకుండా డాక్టర్లను ఇంజనీర్లను తయారు చేసిన ఘనత ఉపాధ్యాయులదే అని వారిని కొనియాడారు. బదిలీపై ఈ పాఠశాలకు వచ్చిన ఉపాధ్యా యులు కూడా తమ వంతు బాధ్యతగా విద్యార్థుల భవిష్యత్ కోసం మరింత కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపాల్ లు సలీం పాషా, నిజాముద్దీన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వజూనియర్,లెక్చరర్ల సంఘంఅధ్యక్షునిగా బండ్ల దేవేందర్ రెడ్డి.



ఎన్నికలఅధికారిజివీరన్న.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

మహారాణిఆదిలక్ష్మిదేవమ్మ ప్రభుత్వజూనియర్ కళాశాల గద్వాల నందు ప్రభుత్వజూనియర్లసంఘం ఎన్నికలు ఎలక్షన్ అధికారి జీ.వీరన్న ఆధ్వర్యంలోనిర్వహించారు. అట్టి ఎన్నికలలో జోగులాంబగద్వాలజిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లసంఘంఅధ్యక్షునిగా,వృక్షశాస్త్రఅధ్యాపకులైన బండ్ల దేవేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా పటేల్.శశిధర్,రెడ్డి(వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు) ప్రభుత్వ జూనియర్ కళాశాలఐజ,ఆర్థికకార్యదర్శిగా కే.సృజన( ఆంగ్ల అధ్యాపకురాలు)ప్రభుత్వ జూనియర్ కళాశాల గద్వాలమరియుమహిళా కార్యదర్శిగాకే పద్మ, (తెలుగుఉపన్యాసకురాలు)బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల గద్వాలఎన్నికయ్యారని ఎన్నికల అధికారి జి వీరన్న మీడియాకు తెలిపారు.ఈసందర్భంగా ఎన్నికల అధికారి జి వీరన్న వారినిఅభినందించారు.

# బూత్ లెవెల్ ఆఫీసర్లతో సమావేశం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం మండలంలోని బూత్ లెవెల్ ఆఫీసర్ల (బిఎల్ఓ) తో తహసిల్దార్ ఎం. అశోక్ కుమార్ మంగళవారం సమావేశం నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో హౌస్ టు హౌస్ సర్వే కు సంబంధించి ఓటర్ యొక్క ఫోటో, అడ్రస్, డేట్ అఫ్ బర్త్, ఆధార్ నమోదు కాని వివరములు సేకరించుట, కొత్త ఓటర్ల నమోదు వంటి పలు విషయాలను బిఎల్వోలతో తహసిల్దార్ చర్చించారు. అదేవిధంగా ఫారం 6, 7, 8, గురించి బి ఎల్ వో లకు వివరించారు. అనంతరం బిఎల్ఓ లకు పరీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో తహసిల్దార్, బిఎల్వోలతో పాటుగా తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవితంలో ప్రతి ఒక్కరికి సేవ,శ్రమ రెండు ముఖ్యమైనవేనని

కరస్పాండెంట్ పశ్య శ్రీనివాసరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్






ఎన్ ఎస్ ఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎన్ ఎస్ఎస్ పతాకాన్ని హుజూర్ నగర్ ప్రియ దర్శిని విద్యాసంస్థలో కరస్పాండెంట్ పశ్య శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరికి సేవ శ్రమ రెండు ముఖ్యమైనవేనని విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని బాధ్యతగల యువతతోనే ఆదర్శవంతమైన సమాజం నిర్మించబడుతుందన్నారు. జీవితంలో ఎంత ఎదిగినా సమాజ సేవ,దేశ సేవమరవరాదన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే స్వచ్ఛంద స్వచ్ఛత కార్యక్రమాల్లో విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జక్కుల రమేష్ యాదవ్, పోతప్రగడ శిరీష, కోలాహలం లక్ష్మణ్ రాజు, డిగ్రీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ మట్టపల్లి రవీందర్, సిహెచ్ బాలు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వరంగల్ నగరంలో నకిలీ కేటుగాడు

సుమారు 29 లక్షల విలువ గల నకిలీ ఎలక్ట్రికల్ వైర్స్ మరియు స్విచ్ లు స్వాధీన పరుచుకున్న టాస్క్ ఫోర్స్ మరియు మిల్స్ కాలనీ పోలీసులు

వరంగల్, సెప్టెంబర్ 24 (ప్రజా గొంతుక):



వరంగల్ మహానగరంలో మాయగాళ్లు అడ్డదారిలో ఎక్కువగా డబ్బులు దండుకునేందుకు ఏకంగా భవన నిర్మాణ రంగంలో వాడే ఎలక్ట్రికల్ వైర్స్ మరియు స్విచ్ లను బ్రాండెడ్ కాంపెనీలు అయినటువంటి %ఖాూజాాదీ, ఖీ×చీూాజుశ, ఎ- +ఖాూ=ణ �డ ూాచీజనూ=% కంపెనీల ముసుగులో నకిలివి అమ్ముతున్నారనే పక్క సమాచారం తో టాస్క్ ఫోర్స్ మరియు మిల్స్ కాలనీ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టగా ఈ నకిలీ వ్యాపారం బయటపడింది. %ఖాూజాాదీ, ఖీ×చీూాజుశ, ఎ- +ఖాూ=ణ డ ూాచీజనూ=% కంపెనీలకు చెందిన (ఎలక్ట్రికల్ వైర్స్ మరియు స్విచ్ లు) లాంటి నకిలీలను అసలు వాటిగా నమ్మిస్తూ.. శ్రీ పార్వతి ఎలక్ట్రికల్స్ యజమాని అయిన చౌదరి ధనరావు తండ్రి బాగజీ, వయస్సు: 40 సం౹౹, అండర్ బ్రిడ్జ్, శివ నగర్ లో గల తన షాప్ లో విక్రయిస్తున్నారనే సమాచారంతో మంగళవారం టాస్క్ ఫోర్స్ మరియు మిల్స్ కాలనీ పోలీసులు సంయుక్తంగా చేసిన ఆపరేషన్ లో 28,67,762/- విలువ గల వైర్స్ మరియు స్విచ్ లు గుర్తించి సీజ్ చేశారు. దర్యాప్తు లో భాగంగా శ్రీ పార్వతి ఎలక్ట్రికల్స్ యజమాని చౌదరి ధనరావు ను విచారించగా %ఖాూజాాదీ, ఖీ×చీూాజుశ, ఎ- +ఖాూ=ణ డ ూాచీజనూ=% కంపెనీకి చెందిన వస్తువులకు మార్కెట్లో చాలా డిమాండ్ ఉన్నందున ఎక్కువగా డబ్బులు సంపాధించాలనే దురాశతో విక్రయిస్తున్నానని ఒప్పుకోవడం జరిగింది. తదుపరి విచారణ నిమిత్తం నిందితున్ని మరియు స్వాధీన పరుచుకున్న సామగ్రిని మిల్స్ కాలనీ పోలీసులకు అప్పగించడమైనది. నకిలీ సామాన్లను గుర్తించి ప్రతిభ కనబరిచిన టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్ రాజు, ఎస్సై భాను ప్రకాశ్ మరియు సిబ్బందిని టాస్క్ ఫోర్స్, ఏసీపీ మధుసూదన్ అభినందించారు.

# పిల్లలపై పెట్టుకున్న ఆశలు,నమ్మకాన్ని భవిష్యత్తు లక్ష్యాన్ని సాధించే విధంగా

## తల్లిదండ్రులకు చదువుతూ మంచి పేరు తేవాలి

**ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్**



కస్తూరి భా గాంధీ పాఠశాల మరియు కళాశాల గరెడేపల్లి లో బాల రక్ష భవన్ నుండి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో పాఠశాల బాలికలకు విద్యార్థి దశలో ఆలోచన విధానం విద్యార్థి పాత్ర పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమం జిల్లా బాలల పరిరక్షణ విభాగ ప్రొటక్షన్ అధికారి షేక్. మీరా మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి విద్యార్థి ఆలోచన విధానం లో మార్పు రావాలని ప్రతిఒక్కరూ భవిష్యత్తుపై లక్ష్యంతో చదువుకోవాలని ప్రతి విద్యార్థికి లక్ష్యం ఉండాలని సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండే విధంగా భవిష్యత్తు కార్యచరణ చేసుకోవాలని తల్లిదండ్రుల మన మీద పెట్టుకున్న ఆశలు, నమ్మకాన్ని భవిష్యత్తు లక్ష్యాన్ని సాధించే విధంగా తల్లిదండ్రులకు పిల్లలు చదువుతూ మంచి పేరు తేవాలని అప్పుడు మాత్రమే తల్లిదండ్రులకు పై మీ బాధ్యత పూర్తిస్థాయిలో నిర్వహించినట్టు అవుతుందన్నారు పాఠశాల దశలో విద్యార్థి పూర్తిస్థాయి అన్ని అంశాలపై అవగాహన చేసుకోవాలని భవిష్యత్తు , తల్లిదండ్రుల, సమాజం మరియు ప్రస్తుతం ఉన్న పరిస్థితులు గురించి ఆలోచన చేసి నిర్ణయాలు తీసుకోవాలన్నారు సాయి త్రీలోక్ మాట్లాడుతూ ఈ పాఠశాల దశలో పిల్లలు తీసుకుని నిర్ణయాలు మీ జీవితంలో పునాదుల్లా ఉంటాయని తెలిపినారు. చేడు స్నేహాలు దూరంగా ఉండాలని మరియు పెద్దల మీద గౌరవం ఉండాలని ప్రతి ఒక్కరికి విధేయులుగా ఉండాలని కోరారు ప్రతి విద్యార్థి కూడా గ్రామస్థాయి నుండి నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారిని ప్రతి ఒక్కరు తల్లిదండ్రుల ప్రేమించారని తల్లిదండ్రులు గౌరవించాలని పాఠశాల ప్రాథమిక దశలో అన్ని విషయాలలో పూర్తిస్థాయి పరిజ్ఞానం సాధించాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అందరి విద్యార్థులను కోరినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వై శైలజ, ఉపాధ్యాయులు యల్ కల్పన, యం సుహాసిని, బి రమ, జీ సుశీల,వి.అనురాధ, యస్.కవిత, స్వప్న కుమారి, యండి. షాహిన్ బేగం,బాల రక్ష భవన్ అధికారులు షేక్.మీరా,సాయి త్రీలోక్ మరియు పిల్లలు పాల్గొనడం జరిగింది.

# లాభాలకు ఏఐటీయూసీ వ్యతిరేకం కాదు

**కార్మికుల కొనుగోలు శక్తి పెంచకుండా ఆర్థిక పురోగతి సాధించలేం**

**మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**




ఏఐటీయూసీ కార్మిక సంఘంగా పెట్టుబడిదారీ లాభాలను వ్యతిరేకించడం లేదని ఆర్థిక అభివృద్ధి సాధించాలి అంటే కార్మికుల కొనుగోలు శక్తి పెంచాలని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ ప్రభుత్వాలను కోరారుఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలనేపథ్యంలో తుక్కుగూడ లో ఈరోజు దత్తనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సెమినార్ మన ఆర్థిక లాభాల కోసమా ప్రజల కోసమా అనే అంశంపై జరిగిన సెమినారులో ప్రొఫెసర్ నాగేశ్వర్ ప్రసంగించారుభారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే ఉత్పత్తి శక్తులకు ఆదాయాన్ని పెంచాలని అది కాకుండా ఉత్పత్తులను పెంచడం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించలేము అని ప్రజల దగ్గర కార్మికుల దగ్గర కొనుగోలు శక్తి లేకపోతే పారిశ్రామిక ఉత్పత్తులను ఎవరు కొనుక్కోవాలని ఆయన అన్నారు ఏఐటీయూసీ ప్రారంభించిన నాటినుండి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఆర్థిక పోరాటాలు వర్గ పోరాటాలు నిర్వహిస్తున్నదని కానీ ప్రభుత్వాలు వాటిని పెడచెవిన పెట్టి పెట్టుబడుదారులకు లాభాలు చేకూర్చే విధంగా తమ యొక్క ఆర్థిక విధానాలను మార్చుకుంటున్నాయని ఆయన విమర్శించారుప్రభుత్వాల ఆర్థిక విధానాలలో మార్పు రాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత మాత్రం అభివృద్ధి కాలేదని ఆయన తెలిపారు పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చే ప్రభుత్వాలు పేదలకు కష్టజీవులకు కార్మికులకు ఎందుకు రాయితీలు ఇవ్వడం లేదని ఆయన అన్నారునరేంద్ర మోడీ తీసుకొచ్చిన కార్మిక కర్షక వ్యతిరేక చట్టాలు భారతదేశ ఆర్థిక విధానానికి కూడా గుడ్డలు పెట్టి లాంటివని ఆయన అన్నారు కార్పొరేట్లకు మాత్రమే ఉపయోగపడే చట్టాలను తేవడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుందని ఆయన అన్నారుఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అధ్యక్షతన ఈ సెమినార్ కార్యక్రమం జరిగిందిఈ సెమినారులో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్ సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాసన ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ గౌరవ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రత్నాకర్ రావు ప్రేమ పావని పల్లా దేవేందర్ రెడ్డి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి జిల్లా కార్యదర్శులు వనంపల్లి జైపాల్ రెడ్డి వడ్ల సత్యనారాయణ కే చంద్ర యాదవ్ సామెడి శేఖర్ రెడ్డి హరి సింగ్ నాయక్ ఎస్ మల్లేష్ టి నరసింహారెడ్డి వెంకన్న ఎం శ్రీను రంగారెడ్డి దేవేందర్ గౌడ్ రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పురపాలక సంఘం-దేవరకొండ

**మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి**

**ప్రజా గొంతుక సెప్టెంబర్ 24 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ**




మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి స్వచ్ఛతా హి సేవ:2024 కార్యక్రమంలో భాగంగా దేవరకొండ మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులకు, వివిధ విభాగాల సిబ్బందికి బొడ్డుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం చేత మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు.....ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ మరియు మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని వైద్యుల సూచనలు పాటించాలని తెలిపారు. వైద్య సిబ్బంది ఆరోగ్యం, పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించారు. తదనంతరం బి.పి, షుగర్, హిమోగ్లోబిన్, రక్త పరీక్షలు నిర్వహించి డాక్టర్ .విజయ మరియు డాక్టర్.అలియా అంజుమ్ సూచన మేరకు మున్సిపల్ చైర్మన్ మరియు మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు..... కార్యక్రమంలో సి హెచ్ ఓ మనోహర్, హెచ్ ఈ ఓ గురు స్వామి, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్రు నాయక్, మెప్మా టీఎంసీ జగమంతు, హెల్త్ అసిస్టెంట్- లింగయ్య, భవాని, కవిత, పారిశుధ్య కార్

# విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణించాలి

**విద్యార్థులు గురువులను దైవం గా భావిస్తు చదువే ఆయుధంగా ఎదగాలి**

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**



విద్యార్థులు చదువు తో పాటు ఆటలో రాణించాలని ఎస్ ఎస్ సి 200-07 పూర్వ విద్యార్థులు అన్నారు. మంగళవారం కోదాడ మండలం తొగర్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2006-07 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తరుపున ఆట వస్తువులు పంపిణి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్రీడలతో ప్రపంచ స్థాయి లో గుర్తింపు వస్తుందని చదువుకుంటూనే ఆటలు ఆడుతూ గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు.అలాగే ఈ పాఠశాలలో చదువుకొని మేమంతా ఎదో ఒక రంగం లో స్థిరపడినాము అని విద్యార్థులు కూడా బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోని చదువు చెప్పిన గురువులకు, తల్లి దండ్రులకు మన గ్రామానికి మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు.గురువులను దైవంగా భావిస్తు చదువే ఆయుధంగా విద్యార్థులు నిత్యం ప్రయత్నించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయులు హరికిషన్ కుమార్,యల్. అంజయ్య,సాజిద్,పూర్వ విద్యార్థులు రాజీవ్,వీరబాబు,వెంకటేష్ నారాయణ, నరేష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రం చేసిన యువకులు

**ప్రజా గొంతుక ప్రతినిధి కోరుట్ల**





కోరుట్ల మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున ఐలాపూర్ రోడ్డు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మున్సిపల్ కమిషనర్ తో కలిసి పలు ప్రదేశాలను శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో దాదాపు 80 మంది యువకులు భాగస్వామ్యం అయ్యారని మున్సిపల్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంను ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ పట్టణంలోని యువకులు మరియు స్వచ్ఛంద సేవ సంఘాలు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొని దీనిని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గొనేల మహేష్, అయిలాపూర్ రోడ్డు యువత మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలి::ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి


**స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ.నెట్ 2.0 పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ. ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.**




ములుగు సెప్టెంబర్ 24: రాష్ట్రంలో ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ నెట్ 2.0 పై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, గత వారం రోజులుగా నూతన ఓటర్ నమోదు పై చేపట్టిన ఇంటింటి సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటి వరకు 90 శాతం పైగా ఇంటింటి సర్వే పూర్తయిందని, సెప్టెంబర్ 28 నాటికి 100% ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ ఉన్న ఓటర్ నమోదు సంబంధించి ఫారం 6, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సీ.ఈ.ఓ ఆదేశించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు నోటీసు జారీ చేసి నిర్దేశిత ప్రోసిడ్యూర్ ఫాలో అయిన తరువాత తొలగించాలని అన్నారు.ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని , ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చుని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, నూతన ఓటర్ల నమోదు సంబంధించిన అంశాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు. నూతన ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సమర్పించాలని, పోలింగ్ కేంద్రం లోకేషన్, ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లను అప్ లోడ్ చేయాలని అన్నారు.బి.ఎల్.ఓ యాప్ వినియోగం పై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29 ముందు పూర్తి చేయాలని సీఈఓ అధికారులను ఆదేశించారు. మెదక్ -నిజామాబాద్ -అదిలాబాద్ -కరీంనగర్ జిల్లాల గ్రాడ్యుయేట్స్, టీచర్లు, ఖమ్మం నల్గొండ జిల్లాల టీచర్ల శాసనమండలి సభ్యుల నియోజకవర్గ స్థానాలకు ఎన్నిక కోసం సెప్టెంబర్ 30న , పబ్లిక్ నోటీస్ జారీ చేసి ఓటర్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 48 వ వార్షికోత్సవ సభ

**మంగపేట //ప్రజా గొంతుక // సెప్టెంబర్ (24): ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ సుబేదారి హనుమకొండ**



తెలంగాణ రాష్ట్ర యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ దీకొండ కాంతారావు విశ్వ రత్న భారత రాజ్యాంగ నిర్మాత బోధిసత్వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆలోచనలను ఆచరణలో పెట్టడం కోసం అనుమకొండలో ఈ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభ అత్యధిక సంఖ్యలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మరియు బహుజన సంఘాల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు అధికంగా పాల్గొని విజయవంతం చేయగలరని కోరడమైనది సభ కార్యక్రమం యొక్క పోస్టర్ని రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ దీకొండ కాంతారావు గారి ఆధ్వర్యంలో మంగపేట మండలంలోని ఆవిష్కరించడం జరిగింది ఇట్టి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మండల ప్రధాన కార్యదర్శి బసర్కారి హరికృష్ణ గారి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలోరాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, పల్లికొండ యాదగిరి, సంఘం ముఖ్య నాయకులు గుగ్గిల సురేష్, దీగొండ నరసింహారావు, మెడీద సతీష్, కర్రి నాగేంద్రబాబు, మురుకుట్ల నరేందర్, కస్ప ముకుందం, పల్లె శోభన్, జంగం భనుచందర్, బేత నరసింహారావు, బాణాల ముకుందం మరియు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ కూలీల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆటో డ్రైవర్లు.

## అధికారులుచర్యలుతీసుకోవాలనిప్రజలడిమాండ్.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
జోగులాంబ గద్వాల.



జోగులాంబగద్వాలజిల్లారాజోలి మండలంలో నీ,పలుగ్రామాల్లో ఆటో డ్రైవర్లు,వ్యవసాయకూలీలను సామర్థ్యానికి మించి ఆటోలలో ఎక్కించుకుంటున్నారు.వివరాలలోకి వెళితేపెద్ద ధన్వాడ, చిన్న ధన్వాడ, నసనూరు, మాన్ దొడ్డి, పచ్చర్ల నుండి వివిధ గ్రామాలకు వెళ్లే ఆటోలో సామర్థ్యానికి మించి జనాలను ఎక్కించుకొని వెళ్తున్నారు. అయితే ఒక ఆటో కి సుమారు 15 నుంచి 20 మంది వరకుసామర్థ్యంఉంటుందని కానీ ఆ గ్రామాల నుంచి వచ్చే ఆటోలలో ఒక్క ఆటోకి 40 నుండి 50మందివరకువ్యవసాయకూలీలనుఎక్కించుకొని ప్రమాదకరమైన స్పీడుతోఆటోలునడుపుతున్ననేపథ్యంలో ప్రయాణికులు భయం గుప్పెట్లోతమప్రాణాలనుఅరచేతిలోపెట్టుకుని జీవనం సాగిస్తున్నారు.అయితే కొన్ని ఆటోలకు సరైన పత్రాలు కూడా లేకపోవడం మరియు ఆ ఆటోలనునడిపేడ్రైవర్లకులైసెన్సులులేకపోవడంప్రజలను,ప్రయాణికులనుగుబులుచిందిస్తుంది. ఇప్పటికైనాప్రయాణికులకుఎలాంటి అనర్థాలు జరగకముందేసంబంధిత శాఖల అధికారులు అధికారులుకఠినచర్యలుతీసుకోవాలనిఆగ్రామాలప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పరిసర ప్రాంతాల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మరియు మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు 14వ వార్డులో గణేష్ నగర్ కాలనీ వాసులకు ఇంట్లో ఏర్పడే చెత్తను ఇంటి పరసర ప్రాంతాలలో వేయకుండా స్వచ్ఛ అటో కు మాత్రమే వేయాలని మరియు నిల్వ ఉన్న చెత్త ద్వారా దోమలు క్రిమి కీటకాలు వృద్ధి చెందుతాయని అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా కాలనీ వారిచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది 14 వ వార్డులో నూనె మిల్లు వద్ద జివిపి శుభ్రం చేయడం జరిగినది. అదేవిధంగా మల్లికార్జున హై స్కూల్ నందు విద్యార్థులకు వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీలను నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమము లో ఎస్ హెచ్ ఎస్ ఆకృతిలో మానవహారం ఏర్పడి పిల్లల్లో స్వచ్ఛత గురించి అవగాహన కల్పించడం జరిగింది .ఇట్టి కార్యక్రమములో వార్డు కౌన్సిలర్ సంద గళ్ళ విజయ వార్డు ఆఫీసర్ బి ధనమ్మ యేసునిత పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్ బిల్ కలెక్టర్లు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# దేవాలయాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలి...

దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ కాళేశ్వరం-మంథని- రామగిరి సర్క్యూట్ అభివృద్ధి చర్యలు గౌతమేశ్వర ఆలయం వద్ద 2027 పుష్కరాల నిర్వహణకు చర్యలు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





మంథని ప్రాంతంలోనే దేవాలయాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. మంగళవారం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మంథని లోని మహా లక్ష్మి దేవాలయంలో దేవాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హన్మంత రావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌతమేశ్వర దేవాలయాన్ని పురావస్తు శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం పురపాలక కార్యాలయంలో దేవాలయాలు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ, కాళేశ్వరం దేవాలయం, మంథని పరిసర ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలను సందర్శించామని అన్నారు. కాళేశ్వరం -మంథని- రామగిరి సర్క్యూట్ ను అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కాళేశ్వరం దేవాలయం లోపల, పరిసరాలో అభివృద్ధి పనులు చేపట్టే భక్తులకు అవసరమైన వసతులు ఏ రకంగా కల్పించాలనే అంశం పై కాళేశ్వరంలో చర్చించామని అన్నారు. గోదావరి నది ఏ రకంగా శుభ్రం చేయాలి, పుణ్య స్నానాలు చేసేందుకు అవసరమైన షవర్, మహిళలకు స్నానాల గదుల ఏర్పాటు మొదలగు అంశాలను చర్చించామని అన్నారు.మంథని లోని మంత్రపూట క్షేత్రంలో బౌద్ధ కాలం జన కాలం నాటి విగ్రహాలు దొరికాయని, ఇక్కడ దేవాలయాలను సందర్శించి పెద్దలు, అర్చకులు అధికారులతో చర్చించి అభివృద్ధికి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అన్నారు. మంథనిలోని దేవాలయాలను సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు , వచ్చే భక్తులకు కావాల్సిన సదుపాయాల కల్పన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి రూపొందించే ప్రణాళికల్లో స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు.2027 సంవత్సరంలో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని, దానికి సంబంధించి ఘాట్ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గౌతమేశ్వర ఆలయం వద్ద పుష్కారాల సమయంలో పార్కింగ్ ఎక్కడ చేయాలో పరిశీలించాలని అన్నారు. మంథనిలో ఉన్న దేవాలయానికి ఒక గుడి నుంచి మరో గుడికి హెరిటేజ్ వాకింగ్ చేసే దిశగా ప్రణాళిక చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాలయాలకు సంబంధించి కామన్ పార్కింగ్ ఏరియా ఏర్పాటు చేయాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వీలుగా కళాభారతి లాంటి భవనం నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక చేయాలని అన్నారు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని పట్టణంలో 6 దేవాలయాలు 2 కిమి రెడియస్ లో ఉన్నాయని అన్నారు. సిలేశ్వర సిద్దేశ్వర దేవాలయం పురావస్తు శాఖ పరిధిలో ఉంటుందని అన్నారు.గౌతమేశ్వర ఆలయం వద్ద స్నానాల ఘాట్, షవర్లు, స్నానపు గదులు ఏర్పాటు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, స్కంద పురాణం క్రింద గౌతమేశ్వర ఆలయ పురాణం తెలుసుకొని దీనికి సంబంధించి లైట్ షో, వాటర్ షో ఏర్పాటు అవకాశాలను పరిశీలిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.మహాలక్ష్మి ఆలయం వద్ద ఉన్న మహాలక్ష్మి చెరువు ఆక్రమణలు తొలగించి పునరుద్ధరిస్తామని, చెరువులో డ్రైనేజీ వాటర్ కలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పర్యాటకశాఖ పరిధిలో రామగిరి జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, తహసిల్దార్, పురావస్తు శాఖ అధికారులు, దేవాదాయశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ తో కలిసి బీఆర్ఎస్ ప్రముఖులతో సమావేశమైన "ఎంపీ రవిచంద్ర"

బీసీ నాయకులతో కేటీఆర్ పలు అంశాలపై లోతుగా చర్చించారు. పలు సూచనలు చేశారు.
వరంగల్, సెప్టెంబర్ 24 (ప్రజా గొంతుక):



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీ రామారావు పార్టీకి చెందిన బీసీ ప్రముఖులతో సమావేశమయ్యారు. పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తమిళనాడులో బీసీల సంక్షేమం, సముద్ధరణకు అమలవుతున్న పథకాలు, కార్యక్రమాల అధ్యయనానికి పార్టీకి చెందిన బీసీ నాయకులు త్వరలో ఆ రాష్ట్రంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా కేటీఆర్ మంగళవారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు జోగు రామన్న, వీ శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, బూడిద భిక్షమయ్య గౌడ్ తదితరులతో భేటీ అయ్యారు. బీసీ నాయకులతో కేటీఆర్ పలు అంశాలపై లోతుగా చర్చించారు. పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యులు జూలూరు గౌరీశంకర్, ఆంజనేయులు గౌడ్, శుభప్రద పటేల్, ఉపేంద్రాచారి, కిశోర్ గౌడ్, నాయకులు చిరుమళ్ల రాకేష్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాజారాం యాదవ్, రవీందర్ సింగ్, ఆలకుంట హరి, వొడపల్లి మాధవ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# మాత,శిశువు ఆసుపత్రిలో వైద్యుల కొరత....,

## 15 మంది వైద్యుల కు ఇద్దరు వైద్యు లే.బ్లడ్ బ్యాంకుకోసం ఎదురు చూపులు.




ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) సెప్టెంబర్ 24/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం మాతా శిశువు ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు నిత్యం వైద్యం కొరకు వచ్చేవారికి అందుబాటులో ఉండే ఆదర్శంగా ఉండాలని వచ్చే రోగులు కోరుకున్నారు. కానీ, ఆ ఆసుపత్రి వైద్యుల కొరత కారణంగా కష్టాల్లో పడింది. గ్రామంలో నుంచి వచ్చే రోగులకు ఆరోగ్య సేవలకు ఎదురు చూసి, గంటల కొద్ది వేచి ఉండాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆసుపత్రి యాజమాన్యం ఇద్దరు వైద్యులే ఉండేసరికి సమయానికి మించి వైద్యం చేస్తున్నప్పటికీ వైద్యుల కొరతతో ప్రజలకు మెరుగైన వైద్యం అందించలేని పరిస్థితి నెలకొందని 15 మంది వైద్యులు ఉండాల్సిన చోట కేవలం ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్లతో మాత్రమే వైద్యం చేస్తున్నారు. . ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల కొరత ఒక తీవ్రమైన సమస్యగా ఉన్నది. ఇది రోగులకు సమయానికి మరియు నాణ్యమైన వైద్యం అందించడంలో అంతరాయాలు కలిగిస్తుంది ఆస్పత్రిలో స్కానింగ్ చేయవలసిన రేడియాలజిస్ట్ లేకపోవడం వలన ఉన్న ఒక్క రేడియాలజిస్ట్ బదిలీపై వెళ్లడం వలన ప్రభుత్వ ఆసుపత్రిలో అందవలసిన సేవలు అందకపోవటం వలన ప్రజలపై ఒక స్కానింగ్ కి వెయ్యి రూపాయలు చొప్పున భారం పడుతుంది మాతా శిశు ఆసుపత్రిలో రోజు కనీసం వందమంది స్కానింగ్ కోసం బయటికి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ లేకపోవటం వలన ప్రసూతి సమయంలో ఏర్పడే బ్లడ్ బ్లీడింగ్ సమస్యను ఎదుర్కొనటానికి ఈ వైద్యశాలలో ఎటువంటి బ్లడ్ బ్యాంక్ లేకపోవటం వలన ఆపరేషన్ చేసే సమయంలో కొన్నిసార్లు పేషెంట్లు ప్రాణాలకు కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఉన్నతాధికారులు ఇప్పటికైనా గమనించి మాతా శిశు ఆసుపత్రిలో వైద్యుల నియమించి మెరుగైన సేవలు ప్రజలకు అందే విధంగా వైద్యుల నియామకం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు

# యువత క్రీడలలో రాణించాలి,యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి:: ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపిఎస్.

డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో వారియర్ గా పోరాడాలి.
ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 24: మంగళవారం జాకారం నందు, జిల్లా ఎస్పీ గారి ఆదేశాల అనుసారం డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో భాగంగా, ములుగు జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో, యువతకు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించడం జరిగినది. ఈ పోటీలకు ప్రతి మండలం నుండి గెలుపొందిన టీంలను తీసుకోవడం జరిగినది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాలలో గల యువత యొక్క నైపుణ్యం ప్రపంచానికి తెలియాల్సి ఉందని, ఆటలను ఉల్లాసానికే కాకుండా భవిష్యత్తుగా కూడా తీసుకోవాలని, జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలలో అవకాశాలు కూడా కల్పించడం జరిగినదని తెలియచేశారు.ములుగు జిల్లా యువతని పోలీస్ శాఖ తరఫున కోరేది ఒకే విషయమని మీ, మీ గ్రామాలలో గంజాయిని అమ్మేవారు లేదా, సేవించేవారు, ప్రభుత్వ స్థలాల్లో లేదా, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారు ఉంటే, వారి సమాచారాన్ని స్థానిక ఎస్సై, సీఐ అధికారులకు అంద జేయాలని పోటీలో ఒక జట్టు గెలవాలంటే, ఆ జెట్టులోని సభ్యులందరూ కలిసికట్టుగా ఏలా పోరాడుతారో ఈ డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలంటే యువత, ప్రజలు, పోలీసులు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పోరాడుతేనె విజయం సాధించగలుగు తామని, డ్రగ్స్ మహమ్మారి ఎందరో జీవితాలను నాశనం చేస్తుందని దేశానికే వెన్నెముక అయిన యువతను కబలిస్తున్న ఈ డ్రగ్స్ ను, నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.డ్రగ్స్ అమ్మే వారి పైన అత్యంత కఠినంగా వ్యవహా రించబడుతుందని,తెలియక డ్రగ్స్ సేవించేవారు ఉంటే వారిని పునరావాస కేంద్రాలకు తరలించి, వారికి కౌన్సిలింగ్ ఇప్పించడం జరుగుతుందని, మీ పరిసరాలలో డ్రగ్స్ అమ్మేవారు సేవించేవారి వివరాలు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా, డయల్ 100 కు ఫోన్ చేసి తెలుపగలరని మీ వివరాలు అత్యంత గోప్యంగా ఉంచ బడతాయని ప్రభుత్వం తరఫున నగదు రివార్డును అందజేస్తామని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు ఓ ఎస్ డి. మహేష్ బిగితే ఐపీఎస్, అదనపు ఎస్పీ ఏ ఆర్ సదానందం, డిఎస్పి రవీందర్, డి.సి.ఆర్.బి డి.ఎస్.పి రాములు, సీఐ శంకర్, ములుగు సి ఐ రవీందర్, పస్రా సిఐ కుమార్, వెంకటాపురం సిఐ అనుముల శ్రీనివాస్, ములుగు,ఏటూరు నాగారం. ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, ఎస్.కె తాజుద్దీన్, హరీష్, వెంకట్, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, సురేష్,కమలాకర్, సతీష్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటిసి ఎమ్మెస్ కే వాస్ సంస్థ ఆధ్వర్యంలో ఘన ద్రవ పదార్థాలపై అవగాహన కార్యక్రమం

**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**




అర్ధం గూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఐటీసీ బంగారు భవిష్యత్ వాష్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు మల్టీపర్పస్ వర్కర్లకు ఘన ద్రవ పదార్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీఓ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐటిసి ఎం.ఎస్.కె వాష్ సంస్థ వారు మాట్లాడుతూ ఘన ద్రవ పదార్థాల నిర్వహణపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు,ఇంకుడు గుంతలు కచ్చితంగా ఉండాలని తడి పొడి చెత్త వేరు చేయడంఅదేవిధంగా పారిశుద్ధ్యానికి సంబంధించిన పనులు కచ్చితంగా నిర్వర్తించాలని వారు తెలియజేశారు. గ్రామీణ నీరు మరియు మల వ్యర్థాల నిర్వహణ పై అవగాహన కల్పిస్తూ గ్రే వాటర్ బ్లాక్ వాటర్ గురించి వివరించడం జరిగింది. గ్రే వాటర్ నిర్వహించకపోతే వచ్చే సమస్యల గురించి అదే విధంగా వాటి ప్రయోజనాల గురించి గ్రే వాటర్ ను 60 శాతం మంచినీటిగా మారుతుందని తెలియజేశారు. అదేవిధంగా నీటి వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఉత్పత్తి అయ్యే గ్రే వాటర్ పరిమాణాన్ని తగ్గించడం శుద్ధిచేసిన గ్రే వాటర్ ను నీటిపారుదల వాహనాలను శుభ్రపరచడం లేదా పరిశ్రామిక వినియోగం వంటి కార్యకలాపాల కోసం ఉపయోగించడం శుద్ధిచేసిన గ్రేవార్డును తాగకూడదు గ్రే వాటర్ను భూమిలోకి ఇంకింపజేసి భూగర్భ జలాలను పెంచుకోవచ్చని తెలియజేశారు. సోక్ పిట్ ప్లాన్ నమూనా లీచ్ పిట్ ప్లాన్ నమూనాకమ్యూనిటీ సోప్ పిట్ నమూనా మలవేర్థాల నిర్వహణ రెండు గుంతల మరుగుదొడ్డి ఒక గుంతను రెండు గుంతలుగా మార్చే విధానంపై అవగాహన ఇవ్వడం జరిగినది. అనంతరం వాటికి సంబంధించిన ఐఇసి పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ఆర్థిక అక్షరాస్యతపై వెల్ బీయింగ్ వేస్ట్ కలెక్టర్స్ పైఅవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామకృష్ణ ,ఏపీవో సుకన్య ,ఐటిసి ఎమ్మెస్ కే వాష్ ప్రోగ్రాం పిఓ గీత ,సాగర్ వాష్ ప్రోగ్రాం ఏపీఓ సునీల్ బాబు , వెంకటేశ్వర్లు వెంకటరావు రాజ్ కుమార్ ప్రమోదు ప్రసాదు సాంబ సందీప్ జంపరాజు పంచాయతీల కార్యదర్శిలు మల్టీపర్పస్ వర్కర్లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంఘం ఆధ్వర్యంలో శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాల కరపత్ర ఆవిష్కరణ

**ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల**



కోరుట్ల పట్టణం లో శ్రీ రామేశ్వరాలయం కల్వగడ్డ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి శరన్నవారాత్రోత్సవాల ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ భారతీయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న దుర్గ నవరాత్రుల కరపత్రిక ఆలయ సంఘ ఆవరణలో మంగళవారం రోజున ఆవిష్కరించారు. ప్రధాన కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నవరాత్రి ఉత్సవాల్లో చేపట్టే కార్యక్రమాలు ప్రతిరోజు అమ్మవారికి కుంకుమార్చన మరియు రాత్రి 12 గంటల వరకు అమ్మవారికి విశేష హారతి కార్యక్రమం 3 -10- 2024 గురువారం నుండి 11- 10 - 2024 ప్రతిరోజు సాంస్కృతిక భజన మరియు దాండియా కార్యక్రమాలు నిర్వహించబడునని, ప్రతిరోజు అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు కూపన్ ఇస్తూ, అదే రోజు రాత్రి 10 గంటల తర్వాత డ్రా తీసి డ్రాలో పేరు వచ్చిన వారికి పూజ జరిపించినటువంటి శ్రీ దుర్గాదేవి విగ్రహ ప్రతిమ బహుకరించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సంకు అంబరీష్, ప్రధాన కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎంబేరి ఆనంద్, కోశాధికారి ఎక్కలదేవి గోపాల్, పిట్ట మధు, మామిడాల మహదేవ్, సిరిపురం ప్రతీప్, పిట్ట హరిష్, ఆలయ పూజారి శ్యామ్ సుందర్ శర్మ, గోనె వినయ్, మామిడాల సాయి, ఏంబేరి ఆకాష్, రాహుల్,గుడిసె శ్రీనివాస్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక వేలం... ఓదెల తాసిల్దార్ బి.యాకన్న

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**




ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో అక్రమ ఇసుక ను గుర్తించి స్వాధీనం చేసుకొని తాసిల్దార్ ఆవరణంలో నిల్వచేసిన సుమారు 25 ట్రాక్టర్ల ఇసుకను జిల్లా పాలన అధికారి కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు ఈనెల 28 రోజున స్థానిక తాసిల్దార్ బి యాకన్న వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొని ఇసుకను తీసుకువెళుటకు హక్కును పొందగలరని తాసిల్దారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ముగిసిన జోనల్ స్థాయి క్రీడలు

**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**



దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం పాఠశాలలో రెండు రోజులపాటు భద్రాచలం జోనల్ సాయి పాఠశాల క్రీడలు విజయవంతంగా జరిగి మంగళవారంతో ఈ క్రీడలు ముగిశాయి ఈ క్రీడల యందు దుమ్ముగూడెం, భద్రాచలం, చర్ల మండలాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ముగింపు కార్యక్రమానికి జోనల్ స్థాయి కన్వీనర్ ఆర్లగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్ మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్గనై జింగ్%శ్రీ%సెక్రెటరీ దశంబాబు మరియు ఐటీడీఏ స్పోర్ట్స్ ఆఫీసర్స్ గోపాల్ రావు ,వెంకట్ నారాయణ, నాగేశ్వరరావు వివిధ మండలాల పి డి లు వసంత్ ,వెంకట్, కెజియా, శ్రీను, వెంకటరమణ ,సుజాత, పాల్గొన్నారు .జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులు ఈనెల 26, 27 తేదీల్లో కొత్తగూడెంలో జిల్లా స్థాయి ఆటల్లో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా మూడవ, ఐదవ స్థానం పొందిన రామగుండం పోలీస్ కమీషనరేట్







## అభినందించిన పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఐపిఎస్

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :** రామగుండం పోలీస్ కమీషనరేట్ గోదావరఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ ఆఫీసర్ గా పని చేస్తున్న మహిళా కానిస్టేబుల్ వెంకట లక్ష్మి పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితుల తో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని పోలీస్ సమస్య చట్ట పరిధిలో సమస్య పరిష్కారం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించి సంబంధిత అధికారి కి వారిని కల్పించి మరి వారి పిటిషన్ ఆన్లైన్ చేసి వారికి రిసిప్ట్ ఇవ్వడం జరుగుతుంది దానిలో భాగంగా ఉత్తమ సేవలు అధించినందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ ఐదు పోలీస్ స్టేషన్ లను ఎంపిక చేయగా అందులో నాలుగవ స్థానం పొందడం జరిగింది. అదేవిధంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి 1 టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య మరియు పెద్దపల్లి జోన్ ధర్మారం ఎస్ఐ లక్ష్మణ్ మరియు వారి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏదైనా సమస్యలతో పోలీస్ స్టేషన్ లకు వచ్చిన బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యలను విని చట్టపరిధిలో పరిస్కారించడం, వారికి పోలీస్ ఎల్లప్పుడూ ఉంటుందని నమ్మకం కలిగేలా చేయడం వలన ప్రజల ఆన్లైన్ ఫీడ్ బ్యాక్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సత్వర సేవలు అందించడం లో 10 పోలీస్ స్టేషన్ లను ఎంపిక చేయగా బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మూడవ స్థానం మరియు ధర్మారం పోలీస్ స్టేషన్ ఐదవ స్థానం పొందడం జరిగిందని తెలిపారు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# స్నేహితుని కుటుంబానికి చేయూత 21 వేలు ఆర్థిక సాయం...

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**



స్నేహితుడు చనిపోవడం బాధాకరమని మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మృతి కుటుంబానికి అండగా నిలవాలని కృతనిచ్చేయంతో ఇరవై ఒక్క వెయ్యి రూపాయలు మృతి చెందిన స్నేహితుడు కుటుంబానికి అందించి మానవత్వం చాటుకున్న హమాలి సంఘం సభ్యులు స్థానిక వివరాలకు వెళ్తే ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామానికి చెందిన నాగపురి శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందాడు ఎలాంటి ఆస్తు పాస్తులు లేక తనతోటి అమాలి పని చేస్తూ ఆడుతూ పాడుతూ అందర్నీ ఉత్సాహపరుస్తూ తమలో ఒకరైన శ్రీనివాస్ మృతి చెందడంతో అమాలి సంఘం నాయకులు కొంత ఆవేదనకు గురయ్యారు నిరుపేద కుటుంబమైన మృతుడి శ్రీనివాస్ కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయంగా 21 వేల రూపాయలు కుటుంబానికి అందించి మృతుని కుటుంబానికి బాసటగా నిలిచిన హమాలి సంఘం సభ్యులు మరియు గ్రామానికి చెందిన గాజుల కుమార్ ఒక క్వింటల్ బియ్యం 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన.పలువురిని గ్రామంలో ప్రజలంతా అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా హమాలీ సంఘం నాయకులు మాట్లాడుతూ, మాతోటి కలివిడిగా తిరిగి ఎంతో ఆప్యాయతకు ఉండేవాడని అతను మృతి చెందడంతో కుటుంబ సభ్యులకు ఏదో మాకు తోచిన సాయం చేయడం ఆనందంగా ఉందని ఇంకా ఎవరైనా దాతలు ఇలాంటి నిరుపేదలను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, మాలాంటి నిరుపేదలకు ఆర్థిక సాయం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ పలకల కరుణాకర్ రెడ్డి. ఉప్పల ఓదెలు. నాగపూర్ కుమార్. తో కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్వార్థం కోసమే కొమ్మూరి ప్రతాపరెడ్డి పై ఆరోపణలు

## నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ శ్రీ జంగిటీ నరేష్ కుమార్



**మన సాక్షి గొంతుక/బచ్చన్నపేట మండలం**

గత కొన్ని రోజులుగా కొంతమంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారి రాజకీయ స్వార్థం కోసం నియోజకవర్గంలో వారి పెత్తనం కోసం పని కట్టుకొని అపర భగీరథుడు, ప్రజా సేవకుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మీద బురద చల్లుతున్నారు .ఇది ముమ్మాటికి అవాస్తవం ప్రతాప్ రెడ్డి జీవిత చరిత్ర నిలువెత్తు నిజాయితీకి నిదర్శనం, అట్లాంటి వ్యక్తి పైన గత అసెంబ్లీ ఎన్నికల్లో తృటిలో ఓడిపోయినప్పటికీ ప్రజల్లో ప్రతాప్ రెడ్డి కి ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక కొంతమంది స్వార్థ ప్రయోజనాలకు ఆరోపణలు చేస్తున్నారు, ఆయన యొక్క హుందాతనాన్ని దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారు, వీరి యొక్క స్వార్థ రాజకీయాలు ఎక్కువ రోజులు నిలువని నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్ పేర్కొన్నారు .మరియు మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని ఏ ఒక్కరోజు ప్రశ్నించని సీనియర్ నాయకులు, కోట్లాది రూపాయల నిధులు తెచ్చి చేర్యాల, జనగామ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ప్రతాప్ రెడ్డి ని విమర్శించడం పనికిమాలిన చర్యగా వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.

# గ్రామపంచాయతీ ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించాలి...

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**




గ్రామపంచాయతీ ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం లోని రాఘవపూర్ గ్రామం, కమాన్ పూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి గ్రామ ఓటర్ జాబితా రూపకల్పన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, డ్రాఫ్ట్ ఓటరు జాబితా పై వచ్చిన ఫిర్యాదులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ జాబితా రూపకల్పనలో వస్తున్న ఇబ్బందులు, సమస్యలను మండలాల వారిగా తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని గ్రామపంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఎంపిఓ కు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కమాన్ పూర్ ఎంపిడిఓ జి.లలిత, మండల పంచాయతీ అధికారి భాస్కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

జనగామ నియోజకవర్గం జనగామ మండలం వెంకిర్యాల గ్రామ నిరుపేద రజక సామాజిక వర్గకుటుంబానికి చెందిన అదునూరి దీపిక తండ్రి రాజేందర్ చిన్న వయసులో గుండె సంబంధిత వ్యాధితోబాధపడుతుండగా,వైద్యానికి పెద్దమొత్తములో డబ్బులు అవసరం పడగా, నిరుపేద కుటుంబం కావడంతో, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్నలి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ మరియు రవాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి లక్షయాబైవేల రూపాయల(1,50,000) మంజూరు చేయించారు. అట్టి ఎల్ వో సి మంజూరు పత్రాన్ని భాదిత కుటుంబసభ్యులకు నాగపురికిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎల్ఓసిని మంజూరు చేయించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాగపురి కిరణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మాజీ మున్సిపల్ చైర్మన్లు వేముల సత్యనారాయణ రెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్వల నరసింగరావు,మాజీ వైస్ చైర్మన్ కంచె రాములు, జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడల సిద్దయ్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేందర్,జనగామ సేవాదళ్ అధ్యక్షులు సుంకరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిటకోడూరు కరుణాకర్ రెడ్డి దాసరి శేఖర్, ఎదునూరి రవి,మాజీ మండల అధ్యక్షులు చిర్రా సత్యనారాయణ రెడ్డి ,మహేందర్ రెడ్డి జనగామ బీసీ సెల్ అధ్యక్షులు లక్ష్మణ్, వెంకిర్యాల గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రసాద్, మాజీ సర్పంచ్లు గిద్దలరమేష్, ఉప్పలయ్య, బైరగొని చంద్రయ్య, శ్రీకాంత్ గౌడ్, ఎర్ర గొల్ల పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, నర్మెట్ట దుర్గామాత గుడి చైర్మన్ బుస్సా అంజయ్య, ఉదయ్, బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

# ఘనంగా పోషణ ముగింపు మహోత్సవం.

## అమ్మకంటే కమ్మనిది అంగన్వాడి కేంద్రం.



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పోషణ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పిసీఈవో సరిత హాజరై, మాట్లాడుతూ, మండల కేంద్రంలో ముగింపు కార్యక్రమానికి పురస్కరించుకొని శ్రీ శక్తి భవనంలో మహిళలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ మనోహర ఆధ్వర్యంలో నిర్వహించి జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్ ,ఎంపీడీవో మల్లికార్జున్, ఏపీ నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది అంగన్వాడీలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులను తల్లి కంటే ప్రేమగా చూసుకునేది అంగన్వాడీ టీచర్ అన్నారు, ఇంట్లో దొరకని పౌష్టికాహారం, అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్నారు అని, ప్రతి తల్లిదండ్రులు విధిగా మూడేళ్లలోపు పిల్లల్నిఅంగన్వాడీ కేంద్రానికి పంపించి మంచి పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు ,అంగన్వాడీ టీచర్స్ విధులు సక్రమంగా నిర్వహించడాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో మహిళలకు 30 మంది కి పైగా టిఆర్ఎస్ నేత కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొండి వెంకటరెడ్డి చీరలు అందించారు ఈ కార్యక్రమంలో సిపిడిఓ రమాదేవి, డాక్టర్ రమ్య, ఆర్ఐ శ్రీనివాసరావు, డాక్టర్ సృజన ,అంగన్వాడి టీచర్లు ఘనపురం కవిత , సుంకోజు రజిత, పస్తం లక్ష్మి ,బొడిగం వనిజ, బాలమణి ,జ్యోతి ,విజయలక్ష్మి, కౌసల్య, రజిని ,భాగ్యలక్ష్మి అంజుమ్, సంతోష ,ఉషారాణి, కమల, రాములమ్మ, సీసీలు విజయలక్ష్మి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

